# Andhra Pradesh – IYC 2025

MAY Month Activities by Cooperatives

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
సహకార శాఖ

| | |
|---|---|
| నుండి,<br>శ్రీ బి .నగేష్.<br>ఎం.ఎ.,బి.ఇడి.,హెచ్.డి.సి.యం,<br>జిల్లా సహకార అధికారి(FAC),<br>శ్రీకాకుళం. | శ్రీయుత సహకార కమీషనర్,<br>మరియు సహకార సంఘాల రిజిస్ట్రార్,<br>ఆంధ్ర ప్రదేశ్,<br>గుంటూరు |

అయ్యా !

విషయం: సహకార శాఖ – శ్రీకాకుళం జిల్లా - IYC-2025 (అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025)- జిల్లా సహకార సంఘముల అభివృద్ధి కమిటీ (DCDC) ద్వారా జిల్లా స్థాయిలో వేడుకలు నిర్వహించుట- ఏడాది పొడవునా నెల వారీగా కార్య చరణ ప్రణాళిక – MAY– 2025 – కార్యక్రమ నివేదిక -సమర్పించుట - గురించి.

సూచిక: శ్రీ సహకార కమీషనర్, మరియు సహకార సంఘాల రిజిస్ట్రార్, ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు వారి File No: AGC06/13034/5/2025-PAC SEC CCRCS, Dated: 20.01.2025.

*****

పై విషయము మరియు సూచికను పరిశీలించవలసినదిగా కోరడమైనది.

సూచిక లో శ్రీయుత సహకార కమీషనర్, మరియు సహకార సంఘాల రిజిస్ట్రార్, ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు వారు అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భముగా సంవత్సరము పొడవునా నిర్వహించవలసిన కార్యక్రమ ప్రణాళికను IYC -2025 కమిటీ ద్వారా జిల్లా కలెక్టర్ వారి ఆమోదము తీసుకోమని సూచనలు ఇచ్చియున్నారు. జిల్లా కలెక్టర్ మరియు IYC -2025 చైర్మన్, శ్రీకాకుళం వారు కూడా సంవత్సరము పొడవునా నిర్వహించవలసిన కార్యక్రమ ప్రణాళికను IYC -2025 కమిటీ ద్వారా ఆమోదించియున్నారు.

**అంతర్జాతీయ సహకార సంవత్సరం(IYC)-2025, MAY నెలలో ఈ క్రింది కార్యక్రమములు జరిగినవి:**

1) అంతర్జాతీయ సహకార సంవత్సరం(IYC)-2025 సందర్భంగా , మే 05 వ తేదీ న జిల్లా సహకార అధికారి, శ్రీకాకుళం వారి ఆధ్వర్యములో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., శ్రీకాకుళం నందు PACS యొక్క PICs మరియు CEOs కు E-PACS audit కొరకు ట్రైనింగ్ ఇప్పించడం జరిగినది. దండి వీది లోని బ్యాంకు ప్రదాన కార్యాలయములో నిర్వహించిన సదరు ట్రైనింగ్ యొక్క ఫోటో లు ఈ క్రింద జత చేసియున్నాము.






2) స్వచ్ఛ ఆంద్ర – స్వర్ణ ఆంధ్ర లో భాగముగా ప్రతి నెల మూడవ శనివారం అనగా తే.17-05-2025 ది న జిల్లా సహకార అధికారి, శ్రీకాకుళం వారి కార్యాలయము ఆవరణలో పరిసరాలు శుభ్రం చేయడం జరిగినది. వీటికి సంబందించిన ఫోటో లను ఈ క్రింద జత చేయడం జరిగినది.





3) శ్రీకాకుళం జిల్లా సహకార అధికారి, శ్రీ బి.నగేష్ వారి మార్గదర్శకత్వం లో శ్రీకాకుళం జిల్లా లో APSCU విజయవాడ ద్వారా సామర్థ్య నిర్మాణం (Capacity building ) అనే అంశం పై శిక్షణా కార్యక్రమం నిర్వహించబడినది.రాజమండ్రి సహకార శిక్షణా కేంద్రం యొక్క ప్రిన్సిపాల్ శ్రీ. శ్రీనివాస రావు, డివిజనల్ సహకార అధికారి శ్రీకాకుళం & టెక్కలి, DR/OSD, DCCB ltd శ్రీకాకుళం, జిల్లా సహకార అధికారి వారి కార్యాలయము యొక్క అసిస్టెంట్ రిజిస్ట్రార్ లు , సహకార విద్యా అధికారి శ్రీ M.రమేష్ బాబు మరియు PACS ల యొక్క అదికారిక PIC లు మరియు వివిధ ECCS , హౌసింగ్ సొసైటీ ల నుండి 40 మంది మేనేజింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మేనేజింగ్ కమిటీ సభ్యుల పాత్ర, సంఘ బైలాలు, సంబందిత చట్టాలు & నియమాలు పాటించాల్సిన ఆవసరం వున్నదని,సహకార సూత్రాలపై సహకార సంఘాలు పని చేయాలని శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమమునకు సంబందించిన ఫోటో లను కింద జత చేయుచున్నాము.


అంతర్జాతీయ సహకార సంవత్సరం
SRIKAKULAM






అంతర్జాతీయ సహకార సంవత్సరం(IYC)-2025 సందర్భంగా , మే ,2025 నందు జిల్లా లో జరిపిన కార్యాచరణ ప్రణాళికకు సంబందించిన ఫొటోస్ ను తగు సమాచారం నిమిత్తం సమర్పించడమైనది.

మీ విశ్వాసనీయమైన
బి.నగేష్
జిల్లా సహకార అధికారి(FAC),,
శ్రీకాకుళం.

Digitally Signed by Buddepu
Nagesh
Date: 04-06-2025 17:47:54
Reason: Approved

ఐక్యరాజ్య సమితి వారు, 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరముగా (Inter National Year of Cooperatives-IYC-2025) ప్రకటించియున్నందున ఇందులో భాగముగా సహకార సంఘాల ఆవస్యకత మరియు, సహకార సంఘాల వల్ల ప్రజలకు అందజేయుచున్న ఆర్థిక పరమైన మరియు సాంఘిక పరమైన సేవలుకు సంభందించి వివిద రకాల కార్యక్రమాలు అనగా అవగాహన సదస్సులు, సహకార సంఘాల సభ్యులకు, పాలకవర్గాలకు, సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించి సహకార రంగాన్ని బలోపేతం చేయవలసినదిగా జిల్లా సహకార (District Cooperative Development Committee-DCDC) మరియు జిల్లా కలక్టరు, పార్వతిపురం మన్యం అభివృద్ధి గౌరవ పార్వతిపురం వారి అద్యక్ష్యతన తే 17-02-2025 ది న జరిగినది.



2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరముగా (Inter National Year of Cooperatives-IYC-2025) ప్రకటించియున్నందున ఇందులో భాగముగా తేది 26-05-2025 దిన PACS ల యొక్క అందరూ పర్సన్ ఇంచార్జి లకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 వరకు Capacity Building మరియు Important Role and Responsibilities of PICs Subject మీద ఆంధ్రప్రదేశ్ సహకార యూనియన్ వారిచే శిక్షణా కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా సహకార సిబ్బంది, డ్వాక్రా సంఘాలు మరియు పరపతేతర సంఘాల ప్రతినిదులు హాజరు అయినారు.



















Digitally Signed by P
Srirama Murthy
Date: 09-06-2025 18:32:22
Reason: Approved

## అంతర్జాతీయ సహకార సంవత్సరం – మే నెల -2025 (IYC-2025)

## 01. Clean and Green Programme

అంతర్జాతీయ సహకార సంవత్సరం – 2025 (IYC- 2025) సందర్భంగా జిల్లా సహకార అధికారి, విజయనగరం , విజయనగరం జిల్లా వారి పరిధిలో గల కార్యాలయములు మరియు ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘముల లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర (SASA) తే.17.05.2025 దిన కార్యాలయము లో ఉన్న సిబ్బంది మరియు సంఘము యొక్క స్టాఫ్ తో నిర్వహించినప్పటి దృశ్యములు.
















అధ్యకులు










అన్ని


ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం
కుమిలి





02. Capacity Building -(Good Governance ) Programme

అంతర్జాతీయ సహకార సంవత్సరం – 2025 (IYC-2025) సందర్భంగా జిల్లా సహకార అధికారి, విజయనగరం ,విజయనగరం జిల్లా వారి పరిధిలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములు / యితర సంఘములు కమిటీ సభ్యులకు సామర్థ్య నిర్మాణం Capa city Building –సుపరిపాలన (Good Governance) పై శిక్షణా కార్యక్రమం తే.23.5.2025 ది న జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్, విజయనగరం నందు నిర్వహించినప్పటి దృశ్యములు.






//అ.స.న.//





//అ.స.న.//

సం/- పి.రమేష్
జిల్లా సహకార అధికారి,
విజయనగరం

సహాయక రిజిష్ట్రారు / పరపతి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సహకార శాఖ

| నుండి | వరకు |
|---|---|
| టి . ప్రవీణ, M.A., HDCM., | శ్రీయుత సహకార కమిషనర్ మరియు సహకార సంఘంలా |
| జిల్లా సహకార అధికారి , | రిజిస్ట్రార్, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్ . |
| విశాఖపట్నం జిల్లా . | |

రేఖ సంఖ్య 105 /2025 –సి (కూప్) తేదీ:16.05.2025

ఆర్యా,

విషయము : సహకార శాఖ – IYC_2025 (అ ం తర్జాతీయ సహకార సంవత్సర ం 2025 ) – జిల్లా సహకార సంఘముల అభివృద్ధి కమిటీ (DCDC) ద్వారా జిల్లా స్థాయి లో వేడుకలు నిర్వహించుట – ఏడాది పొడువునా నెల వారీగా కార్య చరణ ప్రణాళికా – May 2025 – PACS/ఇతర సహకార సంఘాల కమిటీ సభ్యులకు సామర్థ్య నిర్మాణంపై (capacity building) శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడ ం - కార్య క్రమ నివేదిక సమర్పించుట

.

సూచిక - లేఖ ఆర్ సి నెంబర్ AGCO6-13034/5/2025 –PAC SEC-సహకార సంఘములు రిజిస్ట్రార్ వర్రీ కార్యాలయము గుంటూరు , ఆంధ్ర ప్రదేశ్ తేదీ 21.01.2025.

&&&&&&&

అ ం తర్జాతీయ సహకార సంవత్సర ం 2025 సంధర్భంగా సంవత్సరమంతట నిర్వహించవలసిన కార్యక్రమ ప్రణాళికను జిల్లా కలెక్టర్ వారు ఆమొధించారు.

**2025 – అ ం తర్జాతీయ సహకార సంవత్సర ం మే నెలలో క్రింద కార్యక్రమములు జరిగినవి:**

విశాఖపట్నం జిల్లా జాయింట్ రిజిస్ట్రార్ /జిల్లా సహకార అధికారిణి శ్రీమతి టి . ప్రవీణ మార్గదర్శకత్వంలో విశాఖపట్నం జిల్లాలో APSCU విజయవాడ ద్వారా 'సామర్థ్య నిర్మాణం' (capacity building) అనే అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. రాజమండ్రిలోని సహకార శిక్షణా కేంద్రంలో వనరుల వ్యక్తిగా తూర్పుగోదావరి జిల్లా రిటైర్డ్ జిల్లా సహకార అధికారి శ్రీ ఉమా మహేశ్వర్ రావు , రాజమండ్రి సహకార శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ శ్రీనివాసరావు, విశాఖపట్నం డిప్యూటీ రిజిస్ట్రార్/డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ శ్రీ పి .దుర్గా ప్రసాద్; సహకార విద్యా అధికారి - శ్రీ ఎం.రమేష్ బాబు; శ్రీమతి డి.సత్యశ్రీ, అసిస్టెంట్ రిజిస్ట్రార్; శ్రీ జి.రవి కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధికారిక PIC లు శిక్షణా సమావేశానికి హాజరయ్యారు. వివిధ ECCS; హౌసింగ్ సొసైటీలు మరియు MAC సొసైటీల నుండి 60 మంది మేనేజింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.







మేనేజింగ్ కమిటీ సభ్యుల పాత్ర, సంఘ బైలాలు, సంబ౦ధిత చట్టాలు & నియమాలను పాటించాల్సిన అవసరం ఉందని శిక్షకుడు నొక్కిచెప్పారు. సహకార సూత్రాలపై సంఘాలు పనిచేయాలి. మేనేజింగ్ కమిటీ సభ్యులు సహకార సంఘాలను నిర్వహించడంలో పారదర్శకత, జవాబుదారీతనం మరియు మంచి పాలన ఉండాలి. APCS చట్టం, నియమాలు 1964 మరియు APMACS చట్టం 1995 లోని కొన్ని ముఖ్యమైన విభాగాలను చర్చించారు. జనరల్ బాడీ సమావేశాలను ఎలా నిర్వహించాలి మరియు జనరల్ బాడీ అంతిమ అధికారం మరియు సమాజంలోని ముఖ్యమైన విషయాలకు సంబంధించి తుది నిర్ణయం తీసుకుంటుంది. APCS చట్టం 1964 మరియు APMACS చట్టం 1995 మధ్య

తేడాలను కూడా వివరించారు. తూర్పు గోదావరి జిల్లా రిటైర్డ్ జిల్లా సహకార అధికారి అయిన trainer శ్రీ ఉమా మహేశ్వరరావు ఈ సెషన్‌లో జయ లక్ష్మి MACS, ఆర్య వైశ్య బ్యాంక్, వెంకటేశ్వర ఫైనాన్సింగ్ సొసైటీ మరియు అనేక ఇతర ప్రత్యక్ష ఉదాహరణలను సుదీర్ఘంగా ఉదహరిస్తూ తమ శిక్షణను కొనసాగించారు.

సభ్యుల ప్రయోజనం మరియు సమాజ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు తెలివైన నిర్ణయాలు తీసుకోవాలి.





అనంతరం పాల్గొనేవారితో ఇంటరాక్టివ్ సెషన్ మరియు సందేహాల నివృత్తి సెషన్ జరిగింది . ఈ సెషన్ ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు 3 గంటల పాటు కొనసాగింది. పాల్గొనేవారు చురుకుగా పాల్గొని సాయంత్రం 4.00 గంటల వరకు విజయవంతంగా నిర్వహింపబడినది.




అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025
సహకార శాఖ, విశాఖపట్నం జిల్లా
రామదాసు సహకార శిక్షణా కేంద్రం - రాజమహేంద్రవరం



అ ౦ తర్జాతీయ సహకార సంవత్సర ౦ 2025 లో భాగంగా మే 2025 నందు జిల్లా లో జరిపిన కార్యాచరణ ప్రణాళికలు, ఇతర కర్యక్రమలా సంబ ౦ ధిత ఫోటోస్ ఇందు జతపరిచి సమర్పి౦ చడమైనది .

ఇట్లు
సంతకం:టి. ప్రవీణ,
తమవిధేయురాలు
జిల్లా సహకార అధికారి
విశాఖపట్నం

Digitally Signed by T
Praveena
Date: 17-05-2025 11:36:27
Reason: Approved

**MAY 2025 - Monthly Activity Reports on "IYC2025"**

| **Division Name:** | | **Yelamanchili** | | |
|---|---|---|---|---|
| **S. No.** | **Month** | **Activity** | **Photos** | **Videos** |
| 1 | May-25 | Organize a training program at District Level by Andhra Pradesh State Cooperative Union on capacity building to the Committee members of PACS/OTHERS Cooperatives focusing on good gavernance |  | |
| | | |  | |
| | | |  | |

| Division Name: | | Yelamanchili | | |
|---|---|---|---|---|
| **S. No.** | **Month** | **Activity** | **Photos** | **Videos** |
| | | |  | |

***DCO(APSR)-DCO-ANKP,***
***O/O DISTRICT COOPERATIVE***
***OFFICER, ANAKAPALLI***

Digitally signed by
AJARI PREMA SWARUPA RANI
Date: 12-06-2025 13:51:00

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**COOPERATION DEPARTMENT**

From
**Sri P.B.M.M.Kumar, M.Sc.,B.ed.,HDCM.,**
District Cooperative Officer(I/c),
Kakinada District, Kakinada.

To
The Commissioner for Cooperation and
Registrar of Cooperative Societies,
Andhra Pradesh, Guntur.

**Rc.No.4684/2022-A, Dated:13-06-2025**

Sir,

Sub: Cooperation Department – International Year of Cooperatives, 2025 - Action plan approved for yearlong activities - Action taken report submitted - Regarding.

Ref:
1. Letter Rc.No.13034/5/2025-PACS-SEC, dated 21.01.2025 of the Commissioner for Cooperation and Registrar of Cooperative Societies, A.P, Guntur.
2. Pro.Rc.No.4684/2022-A,dt.24.01.2025 of the District Collector, Kakinada.
3. Minutes dated 30.01.2025 of the District Cooperative Development Committee (DCDC) meeting.

***

I invite kind attention to the references cited.

I submit that as per the orders issued vide GO.Rt No.443 of Agrl & Coopn (Coop.II) Dept., dated 15.06.2023, the District Collector, Kakinada District, Kakinada has reconstituted the District Cooperative Development Committee (DCDC), vide Proceedings 2nd cited, and convened the DCDC Meeting on 29.1.2025 and the DCDC had approved the Action Plan to take up various activities during the International Year of Cooperatives, 2025.

As per the action plan the following activities were conducted during the months of February to May 2025 in connection with the International Year of Cooperatives, 2025.

| Month | **ACTIVITIES CONDUCTED** |
|---|---|
| Feb. 2025 | NIL |
| March 2025 | NIL |
| April 2025 | Conducted essay writing competition among the students at High School level at Mandal/ District level by the Principal, RCTC, Rajamahendravaram at Municipal High School, Salipeta, Kakinada on 21.04.2025 and the prizes were distributed by the Joint Collector, Kakinada District, Kakinada on 22.4.2025 |
| | Conducted training to the Fishermen on 30.4.2025 in the Fishermen Training Institute, Kakinada by the District Coop. Officer, Kakianda and the Deputy Director of Fisheries, Kakinada |
| May | Organized training programme to the Departmental Personnel by the DCO, CEO, DCCB. and Principal, RCTC, Rajamahendravaram on 7/5/2025 |
| | Organized training programme to the PACS CEOs by the DCO, CEO, DCCB. on 8/5/2025 in coordination with the Principal, RCTC, Rajamahendravaram |
| | Organized training cum Workshop on PACS Audit to the PACS CEOs by |

| | |
|---|---|
| 2025 | the APCOB CTI and NLPSV, CEO, DCCB on 28/5/2025 the DCO, Kakinada and DCAO, Kakinada attended the said training. |
| | Organized training cum Workshop on PACS Audit to the Department Auditors by the APCOB CTI and NLPSV, CEO, DCCB on 28/5/2025 the DCO, Kakinada and DCAO, Kakinada attended the said training. |

This is submitted for kind information.

Encl: Photographs of said programme

Yours faithfully,
PARUPUDI B M M KUMAR
District Coop. Officer(I/c),
Kakinada District, Kakinada

Digitally signed by
PARUPUDI BALA MOHANA MURALI KUMAR
Date: 13-06-2025 17:15:36


International Year
of Cooperatives
2025
Cooperatives Build a Better World
INTERNATIONAL YEAR OF COOPERATIVES-2025
Cooperation Department, KAKINADA &
DCC Bank, KAKINADA


International Year
of Cooperatives
2025




International Year
of Cooperatives
2025




2025




2025
International Year
of Cooperatives
Cooperatives Build a Better World
INTERNATIONAL YEAR OF COOPERATIVES-2025
Cooperation Department, KAKINADA &
DCC Bank, KAKINADA



# అంతర్జాతీయ సహకార సంవత్సరం -2025(IYC-2025)సందర్భముగా తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం నందు నిర్వహించబడిన కార్యక్రమాల వివరములు.

అంతర్జాతీయ సహకార సంవత్సరం -2025(IYC-2025) నకు సంబంధించి, చేపట్టవలసిన IYC కాలెండర్ ను ది.04-02-2025 న జరిగిన DCDC మీటింగ్ నందు శ్రీయుత జిల్లా కలెక్టర్ తూర్పు గోదావరి జిల్లా వారు ఆమోదించియున్నారు. దీనిని సంబంధిత జిల్లా శాఖ అధికారులకు, సహకార శాఖ అధికారులకు తదుపరి చర్యలకొరకు పంపించడమైనది.

దీనిలో భాగముగా, గత మే నెల 2025లో ప్రతిపాదించిన కార్యక్రమమునననుసరించి, 29-5-2025 తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రామదాసు సహకార శిక్షణా కేంద్రంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ మరియు సహకార శాఖ ఆధ్వర్యంలో సొసైటీల పాలకవర్గ సభ్యులకు ఇతర సొసైటీల పాలకవర్గ సభ్యులకు సహకార సామర్థ్య నిర్మాణము సుపరిపాలన అనే అంశంపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా సహకార అధికారి( ఎఫ్.ఎ.సి) ఎం జగన్నాథ రెడ్డి గారు మాట్లాడుతూ సహకార సంఘాల అధికారులు ప్రస్తుత పరిస్థితులను బట్టి ఆన్లైన్ విధానములో సభ్యులకు సేవలు అందించుటకు వీలుగా సిబ్బంది కి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించవలసి ఉన్నదని సంఘ సభ్యులను కూడా వాటిలో భాగస్వాములను చేయవలసి ఉన్నదని దీని కొరకు పలు సూచనలు ఇచ్చిఉన్నారు. మరియు డివిజన్ సహకార అధికారి, రాజమహేంద్రవరం శ్రీ ఎం.కనకదుర్గారెడ్డి, గారు మాట్లాడుతూ సహకార సంఘాలు ప్రస్తుత అధునాతన సాంకేతికతను అలవరుచుకోవాలని కాని కొరకు చాల సొమ్ము వెచ్చించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు APCOB వారి సహాయ సహకారాలతో చాల విలువైన సాంకేతిక సామగ్రిని PACS లకు సమకూర్చారని వాటిని సక్రమముగా వినియోగించుకోవాలని తెలియజేసియున్నారు. డివిజన్ సహకార అధికారి, కొవ్వూరు, వి.కృష్ణ కాంత్ వారు మాట్లాడుతూ ప్రస్తుతం సహకార సంఘాలు సాంకేతికత ను అందిపుచ్చుకోవడం ద్వారా వారి వ్యాపార అవకాశాలను పెంపొందించుకోవచ్చునని క్రొత్త క్రోత్త రంగాలను చూసి వాటిలో సహకార సంఘములను ప్రారంభించడం మరియు ఉన్న సంఘములలో క్రొత్త సేవలను సభ్యులకు అందించడానికి నూతన ఆలోచనలను చేయాలనీ పిలుపు నిచ్చారు.రామదాసు సహకార కేంద్రం ప్రిన్సిపాల్ వి.శ్రీనివాస్ గారు మాట్లాడుతూ నిర్ణయాత్మక కార్యక్రమాలను సరియైన సమయములో తీసుకోవడం దానికి అనుగుణంగా పుస్తకాల నిర్వహణ అనునవి సంఘ పురోభివృద్ధికి మూలా హేతువులని సంఘ కార్యదర్శులు దీని విషయములో రికార్డ్ ఆన్లైన్ లో నిర్వహించుట యందు పూర్తి శ్రద్ధ వహించాలని కోరి యున్నారు. PACSలు ఏవిధముగా అయితే ఆన్లైన్ విధానాన్ని 2024-2025 నుండి పూర్తిగా అమలు చేయుచున్నారో అదే విధముగా మిగిలిన నాన్ క్రెడిట్ సంఘాలు అన్ని కూడా అందుబాటులో ఉన్న సాంకేతిక వనరుల ద్వారా ఆన్లైన్ విధానాలను అమలు పరచినట్లయితే సహకార సంఘములు మరింత పారదరకము గా సభ్యులకు సేవ చేయడానికి ఆస్కారం ఉంటుందని తెలియజేసి యున్నారు. డిస్ట్రిక్ ట్రైనింగ్ ఇంచార్జ్ మరియు ఫ్యాకల్టీ ఆదిమూలం వెంకటేశ్వరరావు సహకార శాఖ అధికారులు, సిబ్బంది, PACS అఫీషియల్ పాలకవర్గ సభ్యులు సహకార సంఘముల CEOలు మరియు ఇతర సహకార సంఘంల పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.












ఎం.జగన్నాధ రెడ్డి
జిల్లా సహకార అధికారి (FAC),
తూర్పు గోదావరి జిల్లా,
రాజమహేంద్రవరం.

Digitally signed by
JAGANNADHAREDDY MADDEETI
Date: 06-06-2025 15:50:14

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము**
**సహకారశాఖ**

| నుండి | నకు |
|---|---|
| శ్రీమతి. డి.విజయలక్ష్మి , బి.ఏ. హెచ్.డి.సి.ఎం., | శ్రీయుత సహకార కమీషనర్ మరియు సహకార |
| జిల్లా సహకార అధికారి (ఇన్చార్జి ) | సంఘముల రిజిస్ట్రార్, గుంటూరు , |
| డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా , | ఆంధ్రప్రదేశ్. |
| అమలాపురం | |

ఆర్.సి.నెం.105/2025-B తేది.12.06.2025.

అయ్యా,

విషయము:- సహకారశాఖ - IYC-2025( అంతర్జాతీయ సహకార సంవత్సరం , 2025 – జిల్లా సహకార సంఘముల అభివృద్ధి కమిటీ (DCDC) ద్వారా జిల్లా స్థాయిలో వేడుకలు నిర్వహించుట – ఏడాది పొడవునా నెలవారీగా కార్యాచరణ ప్రణాళిక - మే, 2025 – కార్యక్రమ నివేదిక సమర్పించుట గురించి.

సూచిక:- ఆర్.సి.నెం.AGC06-13034/5/2025 – PAC SEC – సహకార కమీషనర్ మరియు సహకార సంఘముల రిజిస్ట్రార్, గుంటూరు వారి లేఖ తేది.21.01.2025

----o----

అంతర్జాతీయ సహకార సంవత్సరం , 2025 సందర్భంగా జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా IYC లోగో ఆవిష్కరణ జరిగినది.అంతర్జాతీయ సహకార సంవత్సరం , 2025 లో భాగముగా డిసెంబర్ ,2025 వరకు రూపొందించిన ప్రతి కార్యక్రమము యొక్క నివేదికలు మరియు ఫోటో గ్రాఫ్లు మూల్యాంకనము ప్రచారం కోసం డాక్యుమెంటేషన్ చేయాలని ఆదేశించారు. మరియు ప్రతీ నెల మూడవ శనివారం అనగా ఈ నెల 17.05.2025 తేదీన స్వచ్ఛ ఆంధ్ర మరియు స్వర్ణ ఆంధ్రకార్యక్రమాలలో పాల్గొనుట దానికి సంబంధించిన ఫోటోలు అంతేకాకుండా ది. 27.05.2025 వ తేదీన జిల్లా లోని అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘముల పెర్సన్ ఇన్చార్జి లకు అంబాజీపేట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘకార్యాలయము నందు కెపాసిటీ బిల్డింగ్ మరియు గుడ్ గవర్నెన్స్ మీద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ వారిచే శిక్షణా తరగతులు నిర్వహించడమైనది. జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ వారి ఆమోదం ప్రకారం మే ,2025 నెల కార్యాచరణ క్రింద విధముగా నిర్వహించడ మైనది .

| | | |
|---|---|---|
| May,2025 | Traning to PACSs | Dept.of Cooperation, RCTC, Rajamahendravaram, CEO.DCCB, PACS Managing Committee. |
| | Seminar on Building capacity and good Governance | All officers/Official PICs of PACSs partispated |

ది.31.05.2025 వ తేదీన జిల్లా సహకార కేంద్రబ్యాంకు, అమలాపురం నందు ఆప్కాబ్ వారిచే జిల్లాలోని సహకారశాఖ సిబ్బంది అయిన ఆడిటర్స్ అసిస్టెంట్ రిజిస్ట్రార్స్ మరియు సీనియర్ ఇన్స్పెక్టర్స్ వారికి PACS కంప్యూటరీకరణ మరియు ఆడిట్ పై శిక్షణ డి.వి.డి.ఎం. సారధ్యంలో కార్యక్రమం నిర్వహించడమైనది. అంతర్జాతీయ సహకార సంవత్సరం , 2025 లో భాగముగా మే,2025 నందు జిల్లాలో జరిపిన కార్యాచరణ ప్రణాళికలు , స్వచ్ఛ ఆంధ్ర మరియు స్వర్ణ ఆంధ్ర ఇతర కార్యక్రమాల ఫోటోలు మరియు పేపర్ క్లిప్పింగ్స్ ఇందుతో సమర్పించడమైనది.

భవదీయ
సం/-డి. విజయలక్ష్మి
జిల్లా సహకార అధికారి (ఇన్చార్జి)
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
అమలాపురం.

//అనుమతితో//

12/6/25

అసిస్టెంట్ రిజిస్ట్రార్

నకలు

శ్రీయుత జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారికి తగు సమాచారము నిమిత్తం

CEO, DCCB , కాకినాడ వారికి తగు సమాచారము నిమిత్తం.






(Capacity Building)
(Good Governance)
అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025


(Capacity Building)
(Good Governance)
అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025



## Inco tax Returns పై ఒక రోజు అవగాహన సదస్సు

ది 29-05-2025 వ సంవత్సరము జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ సమావేశ మందిరము నందు శ్రీ ప్రతాప్ సింగ్ బో కియా IRS Joint Commissioner Inco tax Rajamahendravaram Range వారు ఏలూరు జిల్లాలోని సహకార సంఘంల కార్యదర్శులు మరియు Person In-Charge వారికి సంఘముల యందు Inco tax Returns పై ఒక రోజు అవగాహన సదస్సును నిర్వహించినారు ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ ఆదాయ పన్ను శాఖ లాగిస్ ద్వారానే ఆదాయపన్ను రిటర్న్లు దాఖలు చేయాలని Manual కు అవకాశం లేదని పాత పద్ధతులకు స్వస్తి చెప్పాలని స్పష్టం చేశారు. కోపరేటిప్ సహకార సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రాయితీలు పొందాలంటే ఆదాయప్పను శాఖకు Returns File చేసి ఎటువంటి పెండింగులు బకాయిలు లేకుండా చూసుకోవాలన్నారు. ఆదాయపన్ను శాఖ నియమ నిబంధనలను Website ద్వారా తెలుసుకోవాలని సహకార సంఘాలు మంచి ఆడిటర్లు నియమించుకోవాలని సూచించారు. ఆదాయ పన్ను శాఖ నుంచి నోటీసులు వస్తే వెంటనే ఆడిటర్ను సంప్రదించాలని అశ్రద్ధ చేస్తే ఎన్నో ఇబ్బందులు కలుగుతాయని చెప్పారు. జిల్లా సహకార అధికారి శ్రీ ఆరమిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి కోఆపరేటిప్ సహకార సంఘం ఆదాయపన్ను Returns File చేయడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఆదాయ పన్ను శాఖ అధికారి శ్రీ `షేక్ అబ్దుల్ ఖాయం, డివిజనల్ కోఆపరేటిప్ అధికారి శ్రీ P త్రినాథ్, ఆడిటర్లు శ్రీ రాధాకృష్ణ, జిల్లా కోపరేటిప్ సహకార సంఘాల కార్యదర్శులు, Parson In-Charge లు తదితరులు పాల్గొన్నారు




GOVERNMENT OF
MINISTRY OF FINA
INCOME TAX DEPAR
OUTREACH PROG
SHRI PRATHAP SINGH BHU



# యోగాంధ్ర కార్యక్రమము బాగంగా ర్యాలి నిర్వహణ

ది 27 మే 2025 వ తేదీన ఏలూరు జిల్లా కలెక్టర్ కె వెట్రి సెల్వి గారి ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ర్యాలీని ఇండోర్ స్టేడియం నుంచి ఫైర్ స్టేషన్ వరకు నిర్వహించినారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యగా చేసుకోవడం వలన ఆరోగ్యం సిద్ధించడంతోపాటు మానసిక వికాసం కలుగుతుందన్నారు యోగ అభ్యసనకు సుమారు 400 మంది మాస్టర్ ట్రైనీలను సమకూర్చామన్నారు. జిల్లాలో 5000 మందికి యోగా శిక్షణ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఐదు రోజులపాటు Online శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. జిల్లాలో నాలుగు పర్యటక ప్రాంతాల్లో ఎంపిక చేసిన నాలుగు రోజులు యోగా సాధన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీమతి దాత్రి రెడ్డి, జిల్లా శాఖ అధికారి శ్రీ ఆరమిల్లి శ్రీనివాస్, సహకార శాఖ సిబ్బంది మరియు సహకార సంఘముల సిబ్బంది పాల్గొన్నారు







మహిళల అభివృద్ధికి సహకార సంఘాల తోడ్పాటు

జిల్లా సహకార అధికారి ఎన్.నాగరాజు

**పాలకోడేరు :** మహిళల అభివృద్ధికి సహకార సంఘాల తోడ్పాటు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా సహకార అధికారి ఎన్.నాగరాజు అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాలకోడేరు మండల సమాఖ్య కార్యాలయంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పళ్లెం అరుణకుమారి అధ్యక్షతన జరిగిన జిల్లా సమాఖ్య సెమినార్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సహకార సంఘానికి అధ్యక్షులుగా జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ మహిళలు అంతా ఉపయోగించుకోవాలని కోరారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్.వేణుగోపాల్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పళ్లెం అరుణకుమారి, రాష్ట్ర సహకార యూనియన్ విద్యాధికారి భోజ రంగరాజు, మండల సమైక్య అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

Date: 2025-04-26, Edition:West Godavari, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) సందర్భంగా ది.22-05-2025 న గౌరవ కలెక్టర్ చేతులు మీదగా లోగో మరియు స్టాంప్ అవిష్కరణ.

అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా లోని శ్రీయుత గౌరవ కలెక్టర్ గారు అయిన శ్రీమతి C. నాగరాణి, ఐ.ఏ.ఎస్., గారి అధ్యక్షతన జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ. T. రాహుల్ కుమార్ రెడ్డి, ఐ.ఏ.ఎస్., మరియు జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సబ్యులు చేతులు మీదగా అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 (IYC-2025) లోగో మరియు స్టాంప్ ది. 06.02.2025 న కలెక్టర్ వారి కార్యాలయములో ఆవిష్కరించడం జరిగింది తదుపరి అంతర్జాతీయ సహకార సంవత్సరం – 2025 (IYC-2025) యాక్షన్ ప్లాన్ ఆమోదించడమైనది.

ది. 22-06-2025 న జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్, భీమవరం నందు యాక్షన్ ప్లాన్ అమలులో భాగంగా కంప్యూటరైజేషన్ e-PACS సహకారశాఖ సిబ్బంది మరియు సూపర్ వైజర్లుకు సహకార యూనియన్ AP State వారి ద్వారా సెమినార్ నిర్వహించడమైనది ఈ సెమినార్ నకు జిల్లా సహకార అధికారి, మరియు కో అపారేటివ్ ఇన్స్టిటుట్ ప్రిన్సిపల్ మరియు విభాగ సహకార అధికారి మరియు బ్యాంక్ అధికారులు హాజరైనారు.


అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025



**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము**

**సహకార శాఖ**

| నుండి: | **వరకు:** |
| --- | --- |
| శ్రీ కె.చంద్రశేఖర రెడ్డి, | శ్రీయుత సహకార సంఘముల కమీషనరు మరియు |
| బి.కాం., బి.ఈడి., హెచ్.డి.సి.ఎం | రిజిష్ట్రారు, |
| జిల్లా సహకార అధికారి, | ఆంధ్రప్రదేశ్, గుంటూరు. |
| కృష్ణా, మచిలీపట్నం. | |

ఆర్.సి.నెం. 118/2025/C3, తేది: -06-2025.

అయ్యా.

విషయము:- సహకార శాఖ – IYC 2025 (అంతర్జాతీయ సహకార సంవత్సరము 2025) - జిల్లా సహకార సంఘముల అభివృద్ధి కమిటీ (DCDC) ద్వారా జిల్లా స్థాయిలో వేడుకలు నిర్వహించుట – ఏడాది పొడవునా నెల వారీగా కార్యాచరణ ప్రణాళిక May 2025 – కార్యక్రమ నివేదిక సమర్పించుట – గురించి.

సూచిక:- సహకార సంఘముల కమీషనరు మరియు రిజిష్ట్రారు, ఆంద్రప్రదేశ్, గుంటూరు వారి లేఖ ఆర్.సి.నెం.AGC06-13034/5/2025-PAC SEC-CCRCS, తేది: 21.01.2025.

@@@@@@

దయతో సహకార సంఘముల కమీషనరు మరియు రిజిష్ట్రారు, ఆంద్రప్రదేశ్, గుంటూరు వారు విషయ సూచికలపై దృష్టి సారించ వలసినదిగా కోరడ మైనది.

జిల్లాలోని 212 పి.ఎ.సి.ఎస్.ల సి.ఇ.ఓ.లు తమ సంఘాల ఆడిట్ ను జూన్ 30 నాటికి మాన్యువల్ గా కాకుండా ఈ-ఆడిట్ ద్వారా చేయించుకోవాలని సంఘాల ఆడిటర్లకు కెడిసిసి బ్యాంకు, మచిలీపట్టణంలో ది.02.05.2025 న జరిగిన అవగాహన సదస్సు నందు జిల్లా సహకార అధికారి శ్రీ కె.చంద్రశేఖర రెడ్డి సూచించారు.

ఐక్యరాజ్యసమితి (UNO) జనరల్ అసెంబ్లీ 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరముగా (IYC 2025) “సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయి” (Cooperatives build a better world)

అనే నినాదంతో A.P.State Cooperative Union Ltd., విజయవాడ వారి ఆధ్వర్యంలో 16.05.2025 DCCB నందు జిల్లా సహకార అధికారి శ్రీ కె.చంద్రశేఖర రెడ్డి గారు మరియు మచిలీపట్నం విభాగ సహకార అధికారి శ్రీ పి.రాము గారు మరియు A.P. Cooperative Union Ltd., విజయవాడ ప్రిన్సిపాల్ శ్రీమతి కేశవ కుమారి గారు జోనల్ ఆఫీసర్ శ్రీ రంగరాజన్ గారు మరియు Cooperative Union Training Centre Lecturer శ్రీ వేదాంత్ గారు హాజరై సదరు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కృష్ణాజిల్లాలోని 212 PACS సంఘాలు కంప్యూటరైజేషన్ అయినందున 01.04.2025 నుండి ఆన్ లైన్ సేవలు తమ సభ్యులకు అందిస్తున్నందున సంఘాల PIC లు సభ్యులకు మెరుగైన, శీఘ్రగతిన, పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సత్వర క్రెడిట్ మరియు నాన్-క్రెడిట్ సేవలు good governance ప్రాతిపదికన అందించుటకు సంఘ సిబ్బంది తగిన చర్యలు తీసుకోనవలసినదిగా తెలియజేశారు. సహకార సంఘముల కమిటి సభ్యులకు సామర్థ్య నిర్మాణము (Capacity Building), సుపరిపాలన (Good Governance) అనీ విషయము పై , DCCB నందు శిక్షణా కార్యక్రమం జరిగింది.

మొవ్వ శ్రీ వేణుగోపాలప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము ప్రారంభమై వంద (100) సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వర్ల కుమార్ రాజా అధికారులతో మరియు స్థానిక నాయకులతో కలసి చలివేంద్రం ప్రారంభించారు మరియు మజ్జిగ పంపిణి చేసారు.

కావున పై విషయమై మే 2025 నెలలో నిర్వహించిన కార్యక్రమ ప్రణాళికను ఈ లేఖకు సంబంధించిన ఫొటోస్ మరియు పేపర్ క్లిప్పింగ్స్ జతపరచి సమర్పించడ మైనది.

భవదీయ,

కె . చంద్రశేఖర రెడ్డి

జిల్లా సహకార అధికారి,

కృష్ణా, మచిలీపట్నం.

Digitally signed by
K CHANDRA SEKHAR REDDY
Date: 10-06-2025 15:47:09

## పి.ఎ.సి.ఎస్.లకు ఈ-ఆడిట్ చేయించాలి

జిల్లాలోని 212 పి.ఎ.సి.ఎస్.ల సి.ఇ.ఓ.లు తమ సంఘాల ఆడిట్ ను జూన్ 30 నాటికి మాన్యువల్ గా కాకుండా ఈ-ఆడిట్ ద్వారా చేయించుకోవాలని సంఘాల ఆడిటర్లకు కెడిసిసి బ్యాంకు, మచిలీపట్టణంలో ది.02.05.2025 న జరిగిన అవగాహన సదస్సు నందు జిల్లా సహకార అధికారి శ్రీ కె.చంద్రశేఖర రెడ్డి సూచించారు.




## సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయి

ఐక్యరాజ్యసమితి (UNO) జనరల్ అసెంబ్లీ 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరముగా (IYC 2025) "సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయి" (Cooperatives build a better world) అనే నినాదంతో A.P.State Cooperative Union Ltd., విజయవాడ వారి ఆధ్వర్యంలో 16.05.2025 DCCB నందు జిల్లా సహకార అధికారి శ్రీ కె.చంద్రశేఖర రెడ్డి గారు మరియు మచిలీపట్నం విభాగ సహకార అధికారి శ్రీ పి.రాము గారు మరియు A.P. Cooperative Union Ltd., విజయవాడ ప్రిన్సిపాల్ శ్రీమతి కేశవ కుమారి గారు

జోనల్ ఆఫీసర్ శ్రీ రంగరాజన్ గారు మరియు Cooperative Union Training Centre Lecturer శ్రీ వేదాంత్ గారు హాజరై సదరు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కృష్ణాజిల్లాలోని 212 PACS సంఘాలు కంప్యూటరైజేషన్ అయినందున 01.04.2025 నుండి ఆన్ లైన్ సేవలు తమ సభ్యులకు అందిస్తున్నందున సంఘాల PIC లు సభ్యులకు మెరుగైన, శీఘ్రగతిన, పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సత్వర క్రెడిట్ మరియు నాన్-క్రెడిట్ సేవలు good governance ప్రాతిపదికన అందించుటకు సంఘ సిబ్బంది తగిన చర్యలు తీసుకోనవలసినదిగా తెలియజేశారు. జిల్లాలోని ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘములు మరియు ఇత్ర సహకార సంఘముల కమిటి సభ్యులకు సామర్ధ్య నిర్మాణము (Capacity Building), సుపరిపాలన (Good Governance) అనీ విషయము పై , DCCB నందు శిక్షణా కార్యక్రమం జరిగింది.



<u>**మొవ్వ శ్రీ వేణుగోపాల పి.ఎ.సి.ఎస్ నందు చలివేంద్రం:**</u>

మొవ్వ శ్రీ వేణుగోపాలప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము ప్రారంభమై వంద (100) సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వర్ల

కుమార్ రాజా అధికారులతో మరియు స్థానిక నాయకులతో కలసి చలివేంద్రం ప్రారంభించారు మరియు మజ్జిగ పంపిణి చేసారు.



భవదీయ,

కె . చంద్రశేఖర రెడ్డి

జిల్లా సహకార అధికారి,

కృష్ణా, మచిలీపట్నం.

Digitally signed by
K CHANDRA SEKHAR REDDY
Date: 10-06-2025 15:48:20

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సహకార శాఖ

| | |
|---|---|
| నుండి,<br>Dr.యస్ శ్రీనివాస .రెడ్డి<br>జిల్లా సహకార అధికారి,<br>యన్.టి.ఆర్ .జిల్లా, విజయవాడ | వరకు:<br>శ్రీయుత సహకార కమీషనర్ మరియు<br>సహకార సంఘాల రిజిస్ట్రారు ,<br>గుంటూరు,ఆంధ్ర ప్రదేశ్ |

**ఆర్.సి.నెం. 89/2025/సి, తేది20-5-2025**

**అయ్యా,**

**విషయం:** సహకార శాఖ – IYC-2025(అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025)-సహకార సంఘముల కమిటీ (DCDC) ద్వారా జిల్లా స్థాయిలో వేడుకలు నిర్వహించుట – ఏడాది పొడవున నెల వారిగా కార్యాచరణ ప్రణాళిక –May 2025-PACS/ఇతర సహకార సంఘాల కమిటి సభ్యులకు సామర్ధ్యనిర్మాణం పై ( Capacity Building ) శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం –కార్యక్రమ నివేదిక సమర్పించుట –గురించి.

**సూచిక.1** : సహకార కమీషనర్ మరియు సహకార సంఘ, రిజిస్ట్రార్ ,గుంటూరు,ఆంధ్ర ప్రదేశ్ యొక్క లేఖ R.C.No AG CO6/5/2025-PACS SEC తేది 21-1-2025

**2.** జిల్లా కలెక్టర్/ DCDC చైర్మన్ NTR జిల్లా, విజయవాడ వారు ఆమోదించిన మినిట్స్ తేది 8-4-2025

అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా సంవత్సరమంతా నిర్వహించాల్సిన కార్యక్రమ ప్రణాళిక ను జిల్లా కలెక్టర్ వారు ఆమోదించారు.

**<u>2025- అంతర్జాతీయ సంవత్సరం May నెల లో క్రింది కార్యక్రమములు జరిగినవి</u>**

ఎన్టీఆర్ జిల్లా సహకార అధికారి Dr శ్రీనివాస రెడ్డి గారి మార్గదర్శకత్వం లో ఎన్టీఆర్ జిల్లా లో APSCU,విజయవాడ ద్వార సామర్ధ్యనిర్మాణం ( Capacity Building ) అనే

అంశం పై శిక్షణ కార్యక్రమము నిర్వహించబడినది . శిక్షణకేంద్రము లో జిల్లా సహకార అధికారి, ఎన్టీఆర్ జిల్లా, జిల్లా సహకార ఆడిట్ అధికారిణి, విజయవాడ , విభాగ సహకార అధికారి , విజయవాడ మరియు 70 మంది PACS పర్సన్ –ఇన్-ఛార్జ్ లు మేనేజింగ్ కమిటిసభ్యులు శిక్షణ సమావేశానికి హాజరయినారు .

మేనేజింగ్ కమిటిసభ్యులు పాత్ర - సంఘ సూత్రాలు పై సంఘాలు పని చేయాలి మేనేజింగ్ కమిటిసభ్యులు సహకార సంఘాలు నిర్వహించడం లో పారదర్శకత , జవాబు దారి తనం మరియు మంచి పాలన ఉండాలి. APCS చట్టం, నియమాలు 1964 మరియు AP MACS చట్టం 1995 లోని కొన్ని ముఖ్య మైన విభాగాలను చర్చించారు. GB సమావేశాలు ఎలా నిర్వహించాలి మరియు జనరల్ బాడీ అంతిమ అధికారం మరియు సమాజం లో ముఖ్యమైన విషయాలకు సంబంధిచి తుది నిర్ణయం తీసుకుంటుంది . APCS చట్టం 1964 మరియు AP MACS చట్టం 1995 మధ్య తేడాలను వివరించారు సభ్యుల ప్రయోజనం మరియు సంక్షేమాని దృష్టి లో ఉంచు కొని సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు తెలివైన నిర్ణయాలు తీసుకోవాలి

అనంతరం పాల్గొన్న వారితో ఇంటరాక్టివ్ సెషన్ మరియు సందేహాల నివృత్తి సెషన్ జరిగింది. ఈ సెషన్ ఉదయం 11.00 గంటల నుండి 1.00 గంట వరకు కొనసాగింది పాల్గొనేవారు చురుకుగా పాల్గొని 2.00 గంటల వరకు విజయవంతం గా నిర్వహించబడింది.

అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 లో భాగంగా MAY 2025 నందు జరిపిన కార్యాచరణ ప్రణాళికలు. ఇతర కార్యక్రమాల సంభందిత ఫొటోలు ఇందుతో జతపరచడ మైనది .

భవదీయ,
20/05/2025
జిల్లా సహకారఅధికారి,ఎన్టీఆర్డిస్ట్రిక్ట్
విజయవాడ

20/5/2025

29/5/2025


స్వాగతం
International Year of Cooperatives
2025
సుస్వాగతం
ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘములు/
ఇతర సహకార సంఘముల కమిటీ సభ్యులకు సామర్థ్య నిర్మాణం (Capacity Building)
- సుపరిపాలన (Good Governance) పై శిక్షణా కార్యక్రమం
అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ లి॥ విజయవాడ.
సహకార శాఖ, ఎన్.టి.ఆర్ జిల్లా.
విజయవాడ సహకార శిక్షణా కేంద్రం - విజయవాడ.



## 1. అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) సందర్భంగా ది.05.05.2025 నుండి పల్నాడు జిల్లా వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంములలో ఆధార్ సేవ కేంద్రములు ఏర్పాటు చేయడమైనది

అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ పి.అరుణ్ బాబు వారి ఆదేశం ప్రకారం పల్నాడు జిల్లా లోని ఏడు ప్రాదమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో ఆదార్ నమోదు సేవ కేంద్రాలు మేనెల 5 తేది నుండి 8 వ తేది వరకు నిర్వహించబడ్డాయి. 1. కారుమంచి 2 మునుగోడు, 3. పాలువాయి 4. దాచేపల్లి 5. విప్పర్ల 6. మాచవరం 7. పాకలపాడు PACS లలో ఆదార్ కేంద్రాలలో సంఘ సభ్యులకు వారి కుటుంబ సబ్యులకు ఆదార్ లలో మార్పులు చేర్పులు చేయడమైనది. ఈ కార్యక్రమం ఆయా PACS సంఘాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చింది. రెండవ పర్యాయం మే 12 వ తేది నుండి 15 వ తేది వరకు సేవ కేంద్రాలు నిర్వహించబడ్డాయి.

1.దాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం









## 2. కారుమంచి ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం








# ఆధార్ అప్‌డేట్ కేంద్రాలు ప్రారంభం



ఇర్లపాడులో ఆధార్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో స్వరూపరాణి

నాదెండ్ల: మండలంలోని ఇర్లపాడు, నాదెండ్ల గ్రామాల్లో ఆధార్ అప్‌డేట్ సేవా కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఆధార్‌లో సవరణలు, శిశు ఆధార్, ఐదేళ్ళు పైబడిన చిన్నారుల ఆధార్ అప్‌డేట్ తదితర సేవలందిస్తున్నారు. సోమవారం నుండి ఈ నెల 8వ తేది వరకూ, 12–15 తేదిల్లో విడతల వారీగా గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు నిర్వహించనున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఆధార్ సేవలందించనున్నారు. ఇర్లపాడులో ఆధార్ కేంద్రాన్ని ఎంపీడీవో స్వరూపరాణి పరిశీలించారు.

**20 మందికి ఆధార్ ఎన్‌రోల్‌మెంట్**

రొంపిచర్ల: అంతర్జాతీయ సహకార సంవత్సరంలో భాగంగా మండలంలోని వి.రెడ్డిపాలెంలో గల విప్పర్ల పీఏసీఎస్ ఆవరణలో సోమవారం ఆధార్ ఎన్ రోల్‌మెంట్ నిర్వహించారు. ఈ శిబిరంలో 20 మంది పిల్లలు, పెద్దలకు ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ చేశారు. పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జిల్లా సహకార శాఖ అధికారి ఎం. వెంకటరమణ ఆదేశాల మేరకు ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సొసైటీ ఛైర్‌పర్సన్ మహేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఏ శ్రీకాంత్, సొసైటీ అధికారులు ఎన్.లక్ష్మిరెడ్డి, ఎస్. వీరారెడ్డి, సిబ్బంది వై. లక్ష్మారెడ్డి, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



రొంపిచర్ల శిబిరంలో చిన్నపిల్లలకు ఆధార్ నమోదు చేస్తున్న డీఏ శ్రీకాంత్



శావల్యాపురంలో ఆధార్ సేవలను పరిశీలిస్తున్న సొసైటీ సీఈవో నారాయణ

**శావల్యాపురంలో...**

శావల్యాపురం: మండలంలోని కారుమంచి గ్రామం సొసైటీ కార్యాలయంలో నూతనంగా ఆధార్ సెంటరును ప్రారంభించినట్లు సొసైటీ సీఈవో వై.వి.నారాయణ సోమవారం తెలిపారు. వారానికి రెండు రోజుల వరకు సొసైటీ కార్యాలయంలో ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఆధార్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ మల్లావరపు గాలెయ్య, రైతులు ఉన్నారు.

## 3. మాచవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం









## 4. మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం









## 5. పాకాలపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం





## ఆధార్ కేంద్రం ప్రారంభం

**సత్తెనపల్లి గ్రామీణ:** అంతర్జాతీయ సహకా సంవత్సరాన్ని పురస్కరించుకుని పాకాలపాడులోని పీఏసీఎస్‌లో ఆధార్ నమోదు కేంద్రం సోమవారం ప్రారంభమైంది. సొసైటీ పర్సన్ ఇన్‌ఛార్జి నరసయ్య ప్రారంభించారు. సహకార శాఖ సబ్ డివిజన్ పరిధిలో రెండు కేంద్రాలు ఏర్పాటు చేయగా, వాటిలో పాకాలపాడు కేంద్రం ఒకటని ఆయన పేర్కొన్నారు. ఆధార్ సేవలు ప్రజలు వినియోగించుకోవాలన్నారు

## పాకాలపాడు పీఏసీఎస్‌లో...

సత్తెనపల్లి రూరల్, మే 5 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాకాలపాడు పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ ఎంవీ నరసయ్య అన్నారు. మండలంలోని పాకాలపాడు పీఏసీఎస్‌లో సోమవారం ఆధార్ నమోదు కేంద్రం నిర్వహించారు. అడ్రస్ మార్పులు, వయస్సు, కొత్త ఆధార్, ఆధార్ బయోమెట్రిక్ వంటివి చేశారు. కార్యక్రమంలో సచివాలయ డీఏ చలపతిరావు, పీఏసీఎస్ సీఈవో సాయిబాబు పాల్గొన్నారు.

## 6. పాలువాయి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం





## 7. విప్పర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం





## సహకార వారోత్సవాల సందర్భంగా ఆధార్ క్యాంపు

రొంపిచర్ల, మే 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రెడ్డిపాలెంలోని విప్పర్ల పీఏసీఎస్‌లో సహకార వారోత్సవాల్లో భాగంగా ఆధార్ క్యాంపును సోమవారం నిర్వహించారు. 22 మందికి ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ చేశారు. జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జిల్లా సహకార శాఖ అధికారి వెంకట రమణ ఆదేశాల మేరకు ఈ క్యాంపు నిర్వహించినట్లు చైర్‌పర్సన్ మహేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది లక్ష్మీరెడ్డి, వీరారెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**రొంపిచర్ల, న్యూస్‌టుడే:** అంతర్జాతీయ సహకార వారోత్సవాల్లో భాగంగా మండలంలో వి. రెడ్డిపాలెంలోని విప్పర్ల సొసైటీ కార్యాలయంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని సోమవారం ఏర్పాటు చేసినట్లు సొసైటీ ఛైర్‌పర్సన్ మహేష్‌కుమార్ తెలిపారు. తొలి రోజు 20 మంది ఆధార్ నమోదు చేయించుకున్నట్లు తెలిపారు. డీఏ శ్రీకాంత్, సొసైటీ సిబ్బంది లక్ష్మిరెడ్డి, వీరారెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 90 మందికి ఆధార్ ఎన్‌రోల్‌మెంట్



**రొంపిచర్ల:** మండలంలోని వి.రెడ్డిపాలెంలో గల విప్పర్ల పీఏసీఎస్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ నిర్వహించారు. ఎన్‌రోల్‌మెంట్ శిబిరాన్ని జీడీసీసీ బ్యాంక్ సంతగుడిపాడు బ్రాంచి మేనేజర్ ఎం. కోటేశ్వరరావు ప్రారంభించారు. శిబిరంలో 29 మంది పెద్దలకు, పిల్లలకు ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ చేశారు. పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జిల్లా సహకార శాఖ అధికారి ఎం. వెంకటరమణ ఆదేశాల మేరకు ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఏ శ్రీకాంత్, బ్యాంక్ సూపర్‌వైజర్ బి. వెంకటేశ్వర్లు, అధికారులు ఎన్. లక్ష్మీరెడ్డి, ఎస్. వీరారెడ్డి పాల్గొన్నారు.,

## ఆధార్ కేంద్రం ప్రారంభం

రొంపిచర్ల, మే 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రెడ్డిపాలెంలోని విప్పర్ల పీఏసీఎస్ కార్యాలయంలో అంతర్జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా ఆధార్ ఎన్‌రోల్‌మెంట్‌ను నిర్వహిస్తున్నారు. మంగళవారం ఈ కార్యక్రమాన్ని సంతగుడిపాడు జీడీసీసీ బ్యాంక్ మేనేజర్ ఎం.కోటేశ్వరరావు ప్రారంభించారు. శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

### 2.అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) సందర్భంగా ది.06.05.2025న పల్నాడు జిల్లా లోని వివిధ ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘముల సీఈఓ లకు మరియు అధికారులకు e-ఆడిట్ కి సంబదించిన ట్రైనింగ్ ఏర్పాటు చేయడమైనది

అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) సందర్భంగా ప్రభుత్వం సహకార సంఘాల ఆధునీకరణ దిశగా తీసుకుంటున్న ముఖ్యమైన చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలు (PACS) ను e-PACS గా మార్చడం జరిగింది. ఈ మార్పు వల్ల ప్రతిరోజు నిర్వహించే ప్రక్రియల నుంచి నిర్వహణ

వరకూ, అన్ని కార్యకలాపాలు డిజిటల్‌గా చేయడం జరుగుతుందని జిల్లా సహకార అధికారి M వెంకటరమణ అన్నారు. సహకార సంఘాల కంప్యూటీకరణ చేసిన తర్వాత నిర్వహించవలసిన ఆడిట్ పై e Audit శిక్షణ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ cooperative యూనియన్ అద్వర్యం లో మంగళవారం కేంద్ర సహకార బ్యాంకు నరసరావుపేట బ్రాంచి లో సహకార శాఖ ఆడిటర్లకు, చార్టెడ్ accountant లకు, సంఘాల CEO లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ PACS ల ఖాతాల పరిశీలన, లావాదేవీల పరిశీలన, భద్రతా ప్రమాణాలు మొదలైనవి ఆన్‌లైన్ విధానంలో నిర్వహించబడతాయని తెలిపారు. దీని ద్వారా పారదర్శకత పెరుగుతుందని చెప్పారు. కేంద్రీకృత నిఘా మరియు నియంత్రణ ఉంటుందని రాష్ట్ర, జాతీయ స్థాయి నుంచి PACS ల పనితీరుపై నేరుగా పర్యవేక్షణ సాధ్యమవుతుంది అని అన్నారు. జిల్లా సహకార ఆడిట్ అధికారి D శ్రీనివాసరావు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తూ, సంఘ లావాదేవీలు ఖాతాలు, రికార్డులు స్పష్టంగా ఉండి అవినీతి అవకాశాలు తగ్గుతాయని, మానవ దోషాలేమీ లేకుండా కంప్యూటరైజ్డ్ విధానంలో త్వరగా ఆడిట్ పూర్తి చేయవచ్చని తెలిపారు. ఖచ్చితమైన డేటా నిర్వహణ ఉంటుందని, భద్రతతో భద్రపరచబడుతుందని పేర్కొన్నారు.గత ఆడిట్లతో పోలికలు వేయడం సులభమని, మానవ వనరులు, పేపర్ వాడకం తగ్గి, పర్యావరణ పరిరక్షణకూ తోడ్పడుతుందని చెప్పారు. ఇకపై సంఘాలు సభ్యులకు మెరుగైన సేవలు అందించగలవని, తక్కువ సమయంలో ఖాతాలు చూసే, రుణ వివరాలు తెలుసుకునే అవకాశం కలుగుతుంది. ఈ విధంగా, ePACS మరియు ఈ-ఆడిట్ వ్యవస్థలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలకంగా మారుతున్నాయని అన్నారు. e-ఆడిట్ ఎలా చేయాలో డిపార్ట్మెంట్ సిబ్బందికి, ఛార్టర్డ్ అకౌంటెంట్స్ కు శిక్షణ ఇచ్చి వారి సందేహాలను తీర్చారు. ఈ కార్యక్రమం లో సహకార శాఖ ఆడిటర్ లు, CAలు, CEO లు పాల్గొన్నారు.



INTERNATIONAL YEAR OF COOPERATIVES - 2025
COOPERATIVE DEPARTMENT-PALNADU DISTRICT
Training on
e-Audit at e-PACS


INTERNATIONAL YEAR OF COOPERATIVES - 2025
COOPERATIVE DEPARTMENT-PALNADU DISTRICT
Training on
International Year of Cooperatives












# ఇక డిజిటల్‌గానే పీఏసీఎస్ కార్యకలాపాలు

**శిక్షణలో జిల్లా సహకార అధికారి**


మాట్లాడుతున్న జిల్లా సహకార అధికారి వెంకటరమణ

మండల పరిధిలోని కొట్టాలపల్లి సోసైటీ ద్వారా అర్హులైన రైతులందరికీ విరివిరిగా రుణాలను అందివ్వాలని జిల్లా డిసిఒ బి.గుర్రప్ప, కావలి డివిజనల్ సహాకారధికారి కె.తిరుపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడుతూ డిసిఒ, బిఎల్‌సిఒ సంఘాల పనితీరును పరిశీలించామని వారి పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు. అనంతరం సంఘాల కంప్యూటరీ కరణం వేగవంతం చేయాలని పనులు సూచనలు చేశారు. గతంలో రైతులు తీసుకున్న ఋణాలను సకాలంలో చెల్లింపులు చేసుకునే విధంగా చూసుకుంటూ కొత్త రుణాలను వారికి విరివిరిగా అందించాలన్నారు. ప్రతిఒక్కరూ లక్ష్యాలను ముందుకు తీసుకునేందుకు ప్రతిరైతుకు సొసైటీ ద్వారా అందిస్తున్న రుణాలపై అవగాహన కల్పించి సొసైటీ అభివృద్ధి దిశగా ముందుకు సాగే విధంగా సిబ్బంది విధులు నిర్వహించాలని వారు కోరారు. అనంతరం కార్యాలయం ఆవరణంలో సిబ్బంది ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో వారు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో అవసరమని ప్రతిఒక్కరూ మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యతగా తీసుకొని మొక్కలను పెంచాలన్నారు. అనంతరం వారు వీరి వీరిగా మొక్కలను నాటారు. కార్యక్రమంలో స్థానిక సబ్ డివిజన్ సహకార అధికారి బి.శ్రీనివాస్ రెడ్డి, ఎన్‌డిసిసి మేనేజర్ పి.రాజశేఖర్, సూపర్వైజర్ షేక్ మదీహ, సబ్ డివిజన్ పరిధిలోని సహకారం సంఘాల సిఇఒ పోలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

International Year of Cooperatives 2025
Cooperatives Build a Better World

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

# "BEAT THE HEAT"

# సహకార మజ్జిగ చలివేంద్రం


విజయ డెయిరీ, నెల్లూరువారి సహకారంతో...

**DISTRICT COOPERATIVE OFFICE**
**COLLECTORATE, SPS NELLORE DISTRICT.**










CTC Proddatur - one day physical training to the " CEOs of PACS" of SPS Nellore District on the topic " Coverage of legal action on OD loans"

# సామాజిక సేవలో పడుగుపాడు సహకార పరపతి సంఘం

## జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప



**కోవూరు, మే 30ప్రభాతవార్త :** సహకార పరపతి సంఘం అంటే కేవలం రైతులకు రుణాలు ఇవ్వడం ధాన్యం కొనుగోలు చేయడం వంటి కార్యక్రమాలే కాకుండా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ జిల్లాలో పడుగుపాడు సహకార పరపతి సంఘం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఇటీవల నిర్వహించిన మెగా వైద్య కంటి శిబిరంలో 80 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అటువంటి వారిలో ఎంపిక చేసిన వారికి సొసైటీ సహకారంతో కంటి అద్దాలు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం, మెగా వైద్య శిబిరం ఏర్పాటు సొసైటీ ఆధ్వర్యంలో చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇనమడుగు గ్రామంలో సొసైటీకి సంబంధించిన స్థలంలో పెట్రోల్ బంక్ పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఇనమడుగు గ్రామంలో సొసైటీకి సంబంధించిన స్థలంలో వరల్డ్ లార్జెస్ట్ ప్రొక్యూర్‌మెంట్ కేంద్రం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంఘంలో పెట్టుబడులు పెట్టేందుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సొసైటీ పర్యవేక్షణలో ఎల్‌పీజీ గ్యాస్ సంస్థ కూడా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కావలి డీఆర్ తిరుపాల్‌రెడ్డి, సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి కె. సుబ్రహ్మణ్యం, సొసైటీ సీఈవో కె. గోవర్ధన్‌రెడ్డిసొసైటీ ఉద్యోగులు, రైతులు ఉన్నారు.



**శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు**

**వార్త**

# బుచ్చి రూరల్ బ్యాంకు నేతృత్వంలో చలివేంద్రం ఏర్పాటు




**బుచ్చి మే 17 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం రూరల్ బ్యాంకు పరిధిలో గిరిజహాల్ సెంటర్‌లో వేసవి కాలాన్ని పురస్కరించుకొని చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని జిల్లా సహకార శాఖాధికారి బి.గురప్ప ,కావలి డిప్యూటి రిజిస్ట్రార్ తిరుపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గురప్ప మాట్లాడుతు 2025 స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రాలో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం సహకార వ్యవసాయ పరపతి సంఘం నేతృత్వంలో మజ్జిగ,త్రాగునీరు చలివేంద్రం ఏర్పాటుచేయడం వల్ల ప్రజలకు కొంత ఉపశమనం కల్పించిన వారమౌతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి సహకార సంస్థ పర్సన్ ఇంచార్జి గున్నం నిర్మల, సంఘం కార్యనిర్వహణ అధికారి కలికి సురేష్‌రెడ్డి, సహకార సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
సహకార శాఖ

నుండి

శ్రీమతి. ఎస్ .లక్ష్మి
ఎం.ఎ., .,హెచ్.డి.సి.యం,
జిల్లా సహకార అధికారి,
తిరుపతి.

వరకు

శ్రీయుత సహకార కమీషనర్,
మరియు సహకార సంఘాల రిజిష్ట్రార్,
ఆంధ్ర ప్రదేశ్,
గంటూరు

Rc.No.600-2023.C1, Dt.04.06.2025.

అయ్యా !

విషయం: సహకార శాఖ – తిరుపతి జిల్లా -IYC-2025 (అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025)-జిల్లా సహకార సంఘముల అభివృద్ధి కమిటీ (DCDC) ద్వారా, జిల్లా స్థాయిలో వేడుకలు నిర్వహించుట- ఏడాది పొడవునా, నెల వారీగా కార్యాచరణ ప్రణాళిక – మే, 2025 – కార్యాచరణ నివేదిక - సమర్పించుట -గరించి.

సూచిక: 1) శ్రీ సహకార కమీషనర్, మరియు సహకార సంఘాల రిజిష్ట్రార్, ఆంధ్ర ప్రదేశ్, గంటూరు వారి File No: AGC06/13034/5/2025-PAC SEC CCRCS, Dated: 20.01.2025.
2) IYC-2025 తిరుపతి జిల్లా కమిటీ మినిట్స్ తేది 13-02-2025.

&&&&&

ఇందుమూలంగా సమర్పించునది ఏమనగా, సూచిక 1 నందు శ్రీయుత సహకార కమీషనర్, మరియు సహకార సంఘాల రిజిష్ట్రార్, ఆంధ్ర ప్రదేశ్, గంటూరు వారు అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా , సంవత్సరము పొడవునా నిర్వహించవలసిన కార్యాచరణ ప్రణాళిక IYC -2025 జిల్లా స్థాయి కమిటీ ద్వారా, జిల్లా కలెక్టర్ వారి ఆమోదము తీసుకోమని సూచనలు ఇచ్చినారు.

సూచిక 2 నందు జిల్లా కలెక్టర్ మరియు IYC -2025 చైర్మెన్, తిరుపతి వారు సంవత్సరము పొడవునా నిర్వహించవలసిన కార్యాచరణ ప్రణాళిక IYC -2025 కమిటీ ద్వారా ఆమోదించినారు.

.

అంతర్జాతీయ సహకార సంవతసరం(IYC)-2025, సందర్భంగా మే నెలలో ఈ క్రింది కార్యక్రమాలు జరిగినవి:

జిల్లాలోని సహకార శాఖ సిబ్బందికి "Important Provisions of APCS Act,1964 " అనీ విషయము పై , సహకార శిక్షణా కేంద్రం, ప్రొద్దుటూరు వారి ద్వారా శిక్షణా కార్యక్రమం జరిగింది.


of Cooperatives
2025
స్వాగతం
సుస్వాగతం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్
విజయవాడ వారి సౌజన్యంతో నిర్వహించు
సహకార శిక్షణా తరగతులకు ఆహ్వానము
INTERNATIONAL YEAR OF COOPERATIVES - 2025
Cooperatives Build a Better World
సహకార శిక్షణా కేంద్రము, ప్రొద్దుటూరు
తిరుపతి జిల్లా.



జిల్లాలోని  ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములు మరియు ఇతర సహకార సంఘముల కమిటి సభ్యులకు సామర్థ్య నిర్మాణము ( Capacity Building), సుపరిపాలన (Good Governance) అనీ విషయము పై , సహకార శిక్షణా కేంద్రం, ప్రొద్దుటూరు వారి ద్వారా  శిక్షణా కార్యక్రమం జరిగింది.






అంతర్జాతీయ సహకార సంవత్సరం (IYC)-2025 , మే నెల నందు తిరుపతి జిల్లా లో జరిగిన కార్యక్రమాలను తగు సమాచారం నిమిత్తం సమర్పిం చడమైనది .

మీ విశ్వాసనీయమైన
సం/-ఎస్ .లక్ష్మి
జిలా సహకార అధికారి,
తిరుపతి.

# ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
## సహకార శాఖ

| నుండి | వరకు |
|---|---|
| శ్రీమతి. ఎస్.వి.నాగవర్ధన,<br>B.Sc.(Agrl)., HDC,M.,<br>జిల్లా సహకార అధికారి<br>చిత్తూరు | శ్రీయుత సహకార కమీషనర్ మరియు<br>సహకార సంఘముల రిజిస్ట్రారు<br>గుంటూరు<br>ఆంధ్ర ప్రదేశ్ |

**ఆర్.సి.నం. 55/2025 సి1** **తేది .06-06-2025**

అయ్యా,

విషయము : సహకార శాఖ-IYC-2025 (అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025)- జిల్లా సహకార సంఘముల అభివృద్ధి కమిటీ (DCDC) ద్వారా జిల్లా స్థాయిలో వేడుకలు నిర్వహించుట- ఏడాది పొడవునా నెలవారిగా కార్యాచరణ ప్రణాళిక – మే-2025 – కార్యక్రమ నివేదిక సమర్పించుట

సూచిక : లేఖ ఆర్సి. నెం. AGC06-13034/5/2025 –PAC SEC-సహకార సంఘముల రిజిస్ట్రారు వారి కార్యాలయము, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్ తేది:21.01.2025.

* * * * * *

అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా చిత్తూరు కలెక్టరు & జిల్లా మెజిస్ట్రేట్ వారి కార్యాలయములో గౌరవ కలెక్టర్ గారి చేతుల మీదుగా 22.02.2025 న IYC-2025 లోగో ఆవిష్కరణ జరిగింది. చిత్తూరు జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో 2025 సంవత్సరంను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో జిల్లా సహకార సంఘముల అభివృద్ధి కమిటీ 5 వ సమావేశం 22.02.2025 న జిల్లా కలెక్టర్ మరియు ఛైర్మన్ అధ్యక్షతన జాయింట్ కలెక్టర్, వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య శాఖ, ఆరోగ్య శాఖ తదితర సభ్యులతో సమావేశం నిర్వహించారు. అందు 2025 సంవత్సరమంతట నిర్వహించవలసిన కార్యక్రమ ప్రణాళికను చర్చించి ఆమోదించారు.

అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 లో భాగంగా డిసెంబర్ 2025 వరకు రూపొందించిన ప్రతి కార్యక్రమం యొక్క నివేదికలు మరియు ఫోటోగ్రాఫులు మూల్యాంకనము, ప్రచారం కోసం డాక్యుమెంట్ చేయాలి అని ఆదేశించారు. అనంతరం కలెక్టరు & జిల్లా మెజిస్ట్రేట్ వారి ఆమోధం ప్రకారం మే 2025 నెల కార్యాచరణ క్రింది విదముగా నిర్ణయించడమైనది.

| | | |
|---|---|---|
| May-25 | Seminar on the role of Weavers Cooperative | DD Handlooms and Textiles, Chittoor |
| | Training to PACS Managing Committee | Dept. of Cooperation, RCTC- Anathapur, CEO DCCB, PACS Managing Committee |

2025 - అంతర్జాతీయ సహకార సంవత్సరమును పురస్కరించుకొని మే 4 వ తేదీన పెనుమూరు మండల చేనేత భవనము నందు అసిస్టెంటు డైరెక్టరు, (H&T)/ District Handlooms & Textiles Officer, తిరుపతి మరియు చిత్తూరు జిల్లా వారు జిల్లాలోని చేనేత సహకార సంఘ సభ్యులతో సమావేశము నిర్వహించారు.

మే 8వ తేదీన ఈ-ఆడిట్ పై అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘముల ఆడిటర్లకు ఈ-ఆడిట్ పై శిక్షణ కార్యక్రమము డిసిసిబి, చిత్తూరు నందు జరిగినది.

మే 17 వ తేదిన స్వచ్ఛ-ఆంధ్ర మరియు స్వర్ణ -ఆంధ్ర సంధర్భంగా జిల్లా సహకార అదికారి చిత్తూరు వారు గంగాధరనెల్లూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘము ప్రాంగణములో మొక్కలు నాటే కార్యక్రమమునందు పాల్గొన్నారు. విభాగ సహకార అధికారి, చిత్తూరువారు మరియు సిఈఓ డిసిసిబి వారు చలివేంద్రమును యేర్పాటు చేయించారు.

జిల్లా లోని అన్నిప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘముల పర్సన్-ఇన్-ఛార్జిలకు 22.05.2025 తేదీన డిసిసిబి ట్రైనింగ్ హాలు నందు కాపాసిటీ బిల్డింగ్ మీద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ వారిచే శిక్షణా తరగతులు నిర్వహించారు.

అదేవిధముగా జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘముల ముఖ్య కార్య నిర్వహణాధికారులకు మరియు కంప్యూటర్ అపరేటర్లకు 26.05.2025 మరియు 27.05.2025 వ తేదీలలో డిసిసిబి ట్రైనింగ్ హాలు నందు ఈ ఆడిట్ పై వారిచే శిక్షణా తరగతులు డిసిసిబి వారిచే నిర్వహించారు.

అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 లో భాగంగా మే 2025 నందు జిల్లా లో జరిపిన కార్యాచరణ ప్రణాళికలు, స్వచ్ఛ-ఆంధ్ర మరియు స్వర్ణ -ఆంధ్ర ఇంకా ఇతర కార్యక్రమాల ఫోటోలు మరియు పేపర్ క్లిపింగ్లు ఇందు వెంట సమర్పించడమైనది.

ఇట్లు
తమ విధేయురాలు
ఎస్.వి..నాగవర్ధన
జిల్లా సహకార అధికారి,
చిత్తూరు

నకలు శ్రీయుతజిల్లా కలెక్టరు, చిత్తూరు వారికి తగు సమాచార నిమిత్తము

నకలు శ్రీయుత మేనేజింగ్ డైరెక్టరు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్, పోరంకి, పెనమలూర్ మండలము, కృష్ణ జిల్లా.

చేనేత భవనము, పెనుమూరు  నందు 04.05.2025 □ జరిగిన సమావేశము :








vivo X200 Pro | ZEISS
15mm f/2.0 1/50s ISO652
04/27/2025, 12:02



మే 8 వ తేదీన  ఈ- ఆడిట్  పై డిసిసిబి ఆడిటర్లకు శిక్షణ కార్యక్రమము:










మే 17 వ తేదీ  గంగాధర నెల్లూరు  ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘమునందు  చెట్లుణతే కర్ర్యక్రమము నిర్వహించారు






సాక్షి

# మొక్కలు నాటిన డీసీసీబీ అధికారులు

గంగాధరనెల్లూరు: డీసీసీ బ్యాంకు జిల్లా అధికారులు సహకార సంఘం కార్యాలయ ఆవరణంలో శనివారం మొక్కలు నాటారు. మండల కేంద్రంలోని గంగాధరనెల్లూరు సహకార సంఘం కార్యాలయంలో డీసీఓ నాగవర్ధన, సింగిల్ విండో పర్సన్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో బ్యాంకు కంప్యూటరీకరణపై తనిఖీ నిర్వహించారు. అనంతరం బ్యాంకు ఆవరణలో మూడో శనివారం సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణం పచ్చదనంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అసిస్టెంట్ రిజిస్టర్ కిషోర్, బ్యాంకు మేనేజర్ గోమతి, సహకార సంఘం సీఈఓ విజయ్‌కుమార్‌రెడ్డి, సూపర్‌వైజర్ మాభూని, స్టాఫ్ అసిస్టెంట్ మునుస్వామి పాల్గొన్నారు.



మే17 వ తేదీ విభాగ సహకార  అధికారి, చిత్తూరు వారిచే చలివేంద్రము  ఏర్పాటు  చేయడమైనది:









మే 22 వ తెదీన రాయలసీమ సహకార శిక్షణా కేంద్రము, అనంతపురము వారిచే ప్రాధమిక వ్యవసాయ సంఘముల పర్సన్ ఇంచార్జీ లకు కపాకిటి బిల్డింగ్ మరియు సుపరిపాలన పై శిక్షణ:




స్వాగతం
సుస్వాగతం
Capacity Building


సుస్వాగతం
సహకార సంవత్సరం - 2025



మే 26 మరియు 27 వ తేదీలలో  యీ-ఆడిటుపై  డిసిసిబి , చిత్తూరు వారిచే శిక్షణ :

## ఆడిట్‌పై సింగిల్ విండోల సీఈవోలకు శిక్షణ



శిక్షణా తరగతుల్లో ప్రసంగిస్తున్న డీసీసీబీ సీఈవో శంకర్ బాబు

చిత్తూరు కలెక్టరేట్, మే 26 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘా(సింగిల్ విండోలు)ల్లో ఇకపై ఆడిట్‌ను ఆన్‌లైన్‌లోనే నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు డీసీసీబీ సీఈవో శంకర్‌బాబు తెలిపారు. సోమవారం స్థానిక బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఆడిట్‌పై సింగిల్ విండోల సీఈవోలు, కంప్యూటర్ ఆపరేటర్లకు రెండ్రోజుల శిక్షణను ఆయన ప్రారంభించారు. ఇకపై అన్ని సొసైటీల్లోనూ 'ఈ - పీఏసీఎస్' (సేవలు) ద్వారా సేవలందిస్తున్నట్లు చెప్పారు. పుస్తకాలతో పనిలేకుండా ఆన్‌లైన్‌లోనే ఎంట్రీలు నమోదు చేయాలని చెప్పారు. ఆప్కాబ్, డీసీసీబీ శాఖల తరహాలోనే కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (సీబీఎస్) మాడ్యూల్‌లో ఆయా ప్రక్రియలు సాగుతాయన్నారు. ఆప్కాబ్ ఏజీఎం అశోక్, డీసీసీబీ డీపీడీఎం సంధ్య, ఎన్‌పీఎల్‌ఎస్‌వీ నెట్ ప్రతినిధి విజయ్ సారధిలు ట్రైనర్లుగా వ్యవహరించారు. మంగళవారంతో ఈ శిక్షణ కార్యక్రమం ముగియనుంది. బ్యాంకు జనరల్ మేనేజర్లు మనోహర్ గౌడ్, వెంకటాచలపతి, లిల్లీకేథరిన్, ఏజీఎం సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ పర్పతీ సంఘాల త్రైమాసిక తనికి అనే అంశముపై

## 03-05-2025వ తేదీన జరిగిన శిక్షణ కార్యక్రమము

ప్రాథమిక వ్యవసాయ పర్పతీ సంఘాల త్రైమాసిక తనిఖీ అనే అంశముపై 03-05-2025వ తేదీన జరిగిన శిక్షణ కార్యక్రమము అంతర్జాతీయ సహకార సంవత్సరం, 2025 సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్, విజయవాడ సౌజన్యంతో ప్రొద్దుటూరు సహకార శిక్షణా కేంద్రము ఆధ్వర్యంలోని కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంక్, కడప ప్రధాన కార్యాలయ సమావేశమందిరం నందు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల త్రైమాసిక తనిఖీ అంశముపై 05-03-2025వ తేదీన బ్యాంకు మేనేజర్లకు మరియు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమము జరిగినది. ఈ సందర్భంగా జరిగిన శిక్షణా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముందుగా ప్రొద్దుటూరు సహకార శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ శ్రీ జి.శ్రీనివాసరావు వారు అధ్యక్షత వహించినారు. ప్రథమంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార సంవత్సరము, 2025 సందర్భముగా బ్యాంక్ మేనేజర్లకు మరియు సూపర్వైజర్లకు శిక్షణా కార్యక్రమమును నిర్వహించుయున్నాము. ఈరోజు 03-05-2025 మేనేజర్లు మరియు సూపర్వైజర్ల కు ఈ శిక్షణ కార్యక్రమము ప్రారంభించుచున్నామని ఈ శిక్షణా కార్యక్రమం రిసోర్స్-పర్సన్ గా గౌరవనీయులైన కడప సహకార సంఘం కేంద్ర బ్యాంక్ డి.ఆర్/ఓ.ఎస్.డి శ్రీ బి.గురప్ప గారు ఉన్నారని తెలిపియున్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో గౌరవనీయులైన డి.ఆర్/ఓ.ఎస్.డి శ్రీ బి.గురప్ప గారు మాట్లాడుతూ ప్రస్తుతము ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో మూడు నెలలకు ఒకసారి తనిఖీ చేసి సంఘములోని లావాదేవిలను పరిశీలించి దానిపై నివేదికనులను తయారుచేసి సంబంధిత అధికారులకు సమర్పించవలసి ఉంటుంది. ఈ తనిఖీ సమయంలో వివిధ లావాదేవీలలో సంబంధించిన ఓచర్లు మరియు రిసిప్పులు అన్నీ కూడా సక్రమంగా ఉన్నాయా లేవా అని గమనించి ఏవైనా పొరపాట్లు జరిగిన ఎడల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ప్రధాన నిర్వహణ అధికారి దృష్టికి తీసుకొని వెళ్లి వాటిని సరిదిద్ది లేక ఇతర అవకతవకలు జరిగిన ఎడల దానిపై ఒక ప్రత్యేక నివేదికను సమర్పించవలసి ఉంటుందని, దానిని సంబంధిత అధికారులకు సమర్పించి దానిపై చర్య తీసుకోవాల్సిందిగా వివరముగా తెలుపవలెను అని తెలిపియున్నారు. ఈ శిక్షణా కార్యక్రమం అనంతరం ప్రొద్దుటూరు సహకార శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ అభిప్రాయాలు సేకరించారు అనంతరం శిక్షణా కార్యక్రమం ముగించడం జరిగినది.



# సహకారసంఘాలలో/సహకార కార్యాలయములలో 'స్వచ్ఛఆంధ్ర - స్వర్ణఆంధ్ర' కార్యక్రమాలు

## :: వై.యస్.ఆర్. కడప జిల్లా, తేదీ: 17-05-2025

స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము మే నెల 17-05-2025వ తేదీన సహకార సంఘాలలో మరియు సహకార కార్యాలయంలో జరిగిన కార్యక్రమం ఈనెల కార్యక్రమములో అంశము 'బీట్-ది-హీట్' అనే అంశంపై కార్యక్రమము నిర్వహించడం జరిగినది. వేసవికాలంలో ఉన్న ఉష్ణోగ్రతల నుండి ఏ విధముగా జాగ్రత్తలు తీసుకొనవలెను మొదలగు అంశములపై కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి అయిన శ్రీ జె.సురేష్ కుమార్ గారు 'ఓ'-బ్లాక్ లోని సహకార శాఖ కార్యాలయ సముదాయములలో మొక్కలు నాటి, సిబ్బంది అందరికీ వేసవికాలంలో ఉన్న ఉష్ణోగ్రతల నుండి బయటపడుటకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలిపియున్నారు. ఈ కార్యక్రమం సహకార శాఖ మరియు సహకార సంఘాల సిబ్బంది అందరూ పాల్గొని విజయవంతం చేయబడినది.





# సుస్థిర సమాజాభివృద్ధి అనే అంశముపై

## 31-05-2025వ తేదీన మొక్కలు నాటు కార్యక్రమము

సుస్థిర సమాజాభివృద్ధి అనే అంశముపై 31-05-2025వ తేదీన మొక్కలు నాటు కార్యక్రమము అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా సుస్థిర సమాజ అభివృద్ధి అనే అంశముపై మొక్కలు నాటే కార్యక్రమమును జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ముఖ్య కార్యదర్శి మరియు వారి సిబ్బంది ఈ కార్యక్రమమును ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమమునందు ముఖ్య కార్యాన్ని ముఖ్య కార్యనిర్వహణాధికారి అయిన శ్రీమతి రాజామణి గారు సమాజాభివృద్ధికి మొక్కలు నాటే కార్యక్రమము భవిష్యత్తు నందు ఈ చెట్ల ద్వారా వాతావరణ కాలుష్యము మరియు వివిధ ఉపయోగాలను గురించి తెలిపియున్నారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ బ్యాంక్ శాఖ, కడప నందు ప్రిమిసెస్ నందు నిర్వహించడం జరిగినది.





# ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘములు మరియు ఇతర సహకార సంఘాల కమిటీ సభ్యులకు సామర్ధ్య నిర్మాణము మరియు సుపరిపాలన అనే అంశంపై

## 31-05-2025వ తేదీన జరిగిన శిక్షణ కార్యక్రమము

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘములు మరియు ఇతర సహకార సంఘాల కమిటీ సభ్యులకు సామర్ధ్య నిర్మాణము మరియు సుపరిపాలన అనే అంశంపై 31-05-2025వ తేదీన జరిగిన శిక్షణ కార్యక్రమము అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్, విజయవాడ వారి సౌజన్యంతో ప్రొద్దుటూరు సహకార శిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంక్, కడప ప్రధాన కార్యాలయ సమావేశ మందిరము నందు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘములు మరియు ఇతర సహకార సంఘముల కమిటీ సభ్యులకు సామర్ధ్య నిర్మాణము మరియు సుపరిపాలన అనే అంశంపై శిక్షణా కార్యక్రమము 31-05-2025వ తేదీన జరిగినది. ఈ సందర్భముగా జరిగిన శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముందుగా ప్రొద్దుటూరు సహకార శిక్షణా కేంద్ర ప్రిన్సిపాల్ శ్రీ జి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించినారు. ప్రధమముగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భముగా ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించియున్నాము. ఈరోజు 31-05-2025వ తేదీన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అఫీషియల్ పర్సన్ ఇన్చార్జి లకు ఈ శిక్షణ కార్యక్రమము నిర్వహించుచున్నామని తెలిపియున్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కడప సబ్ డివిజనల్ అధికారి శ్రీ వై.యస్సీ.సత్యానందం గారు అలాగే ప్రొద్దుటూరు సబ్ డివిజనల్ అధికారి శ్రీ ఎం.బ్రహ్మానంద రెడ్డి గారు మరియు మదనపల్లె సహకార సబ్ డివిజనల్ అధికారి వారు ఈ శిక్షణ కార్యక్రమము నందు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘములలో మరియు ఇతర సహకార సంఘంలలో ఏ విధముగా సామర్ధ్య నిర్మాణము మరియు సుపరిపాలన చేయవలెను అనే అంశములపై క్షున్నముగా వివరించి, ఏ విధమైన చర్యలను సహకార సంఘాల అభివృద్ధికి తీసుకొనవలెనని తెలిపియున్నారు. ఈ కార్యక్రమము నందు వ్యవసాయ పరపతి సహకార సంఘాల అఫీషియల్ పర్సన్ ఇన్చార్జిలు మరియు సహకార గృహ నిర్మాణ సహకార సంఘాల కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతంగా చేయడం జరిగినది.



## జిల్లా సహకార శాఖాధికారి కార్యాలయం:- అన్నమయ్య
## అంతర్జాతీయసహకారసంవత్సరం – 2025 మే నెలలో చేపట్టిన కార్యక్రమాలపై నివేదిక

**1.తేదీ :- 15.05.2025 పుడమి సహజ రైతుల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం., వాల్మీకిపురం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహణ:-**

అంతర్జాతీయ సహకార సంవత్సరం – 2025 కార్యక్రమమును పురస్కరించుకొని 15.06.2025వ తేదీన పుడమి సహజ రైతుల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం., వాల్మీకిపురం నందు సంఘ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు నాబార్డ్ డి జి యం శ్రీ. విజయ్ గారు , సహకార శాఖ అధికారి శ్రీ ఎస్ . మొఇనుద్దిన్ ,సినియర్ ఇన్స్పెక్టర్ ,వెంకటేష్ సంఘ కోఆర్డినేటర్, ఎన్ . ధనుంజయ ,సంఘ ప్రెసిడెంటు , ఎం . లలిత , సంఘ సెక్రెటరీ , సంఘ పాలకవర్గం మరియు సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

నాబార్డ్ డి జి యం శ్రీ. విజయ్ గారు పై కార్యక్రమమునకు హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ సంఘమును కూడా ముల్కనూర్ సంఘము , తెలంగాణ వలే అభివృద్ధి పరచలేనని , ఇది తమ ఉత్పత్తిదారుల సభ్యులకు ఇన్ పుట్ సరఫరా, అవుట్ పుట్ సేకరణ మరియు కస్టమ్ నియామక సులభతరంతో సహా విస్తృత మద్దతును అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నదని తెలిపారు.

నాబార్డ్ డి జి యం శ్రీ. విజయ్ గారు రైతులు మరింత లాభదాయకమైన ధరలు ఎలా సాధించాలి మరియు పారదర్శక చెల్లింపులను ఎలా సాదించాలి , విశ్వాసాన్ని పెంపొందించుకుంటారు మరియు ఆదాయ ఉత్పత్తిని ఎలా మెరుగుపరుచుకోవాలి అనే దాని గురించి పుడమి FPO సభ్యులకు వివరణాత్మకంగా తెలియ చేశారు. FPOలు క్రెడిట్, సకాలంలో ఇన్ పుట్ ల సరఫరా మరియు పంట ఉత్పత్తి మరియు రక్షణపై సమాచారం వంటి ముఖ్యమైన వనరులను ఎలా పొందేందుకు దోహదపడతాయో కూడా తెలియజేశారు.

ఇంకా, SAUలు మరియు KVKలతో సహకారంతో రైతుల నైపుణ్యాలను పెంపొందించే నెట్ వర్కింగ్ అవకాశాలను ఎలా పెంపొందించుకోవాలి అనే అంశాలు పుడమి FPO సభ్యులకు శ్రీ విజయ్ తెలియజేశారు. అంతేకాకుండా, FPOలు కార్పొరేట్ సంస్థలు మరియు అంతర్జాతీయ మార్కెట్లతో సమర్థవంతంగా పోటీ పడేలా చూసుకోవడానికి ఎలాంటి మెరుగుదలలు అవసరమో తెలియజేశారు.


INTERNATIONAL YEAR
OF COOPERATIVES
2025
- COOPERATIVES BUILD A BETTER WORLD
Celebrates
Pudami Natural Farmer Producers mutually Aided
Society Ltd, Ayyavarai Palli, Valmikipuram (M)



**4. తేదీ :- 17.05.2025 " స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం :-**

అంతర్జాతీయ సహకార సంవత్సరం – 2025 కార్యక్రమం లో భాగంగా మరియు స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ @ 2047 డాక్యుమెంట్ ను అనుసరించి" స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం 15.02.2025 3వ శనివారం అన్నమయ్య డి సి ఓ కార్యాలయం, అన్నమయ్య డి సి ఎఓ కార్యాలయం ,రాయచోటి , డిఎల్సివో , మదనపల్లె మరియు రాజంపేట నందు నిర్వహించి, కార్యాలయం ప్రాంగణం నందు పరిసరాలు శుభ్రం చేసి మొక్కలు నాటినారు. ఈ కార్యక్రమం నందు జిల్లా సహకార శాఖాధికారి , అన్నమయ్య , శ్రీ . సి.గురుప్రకాష్ రావు గారు మరియు డి సి ఓ, డి సి ఎఓ, డిఎల్సివో , మదనపల్లె మరియు రాజంపేట కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా నందు పనిచేస్తున్న అన్ని 41 ప్రాథమిక సహకార సంఘాలలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమము విజయవంతంగా నిర్వహింపబడింది. ఈ కార్యక్రమం నందు 41 సహకార సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.





@ B KOTHAKOTA PACS



@ CHINNAMANDEM PACS



@ VEERABALLI PACS




@DLCO,Madanapalle



@ VEERABALLI PACS







@ GORLAMUDIVEDU PACS

**3.తేదీ :-31.05.2025 - సంఘపాలకవర్గం వారికి సామర్థ్య నిర్మాణం మరియు సుపరిపాలనగురించి శిక్షణా కార్యక్రమం:-**

YSR & అన్నమయ్య జిల్లాల PACS/ ఇతర సహకార సంఘాల మేనేజింగ్ కమిటీ సభ్యులకు సామర్థ్య నిర్మాణం మరియు సుపరిపాలనపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. జి.శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ CTC ప్రొద్దుటూరు, శ్రీ సత్యానందం AR, శ్రీ.బ్రహ్మానంద రెడ్డి AR, శ్రీ. శ్యాం ప్రకాష్ రెడ్డి AR మరియు 40 మంది సభ్యులు శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు .






శ్రీ . సి .గు రు ప్ర కా ష్ రా వు

**జిల్లా సహకార శాఖాధికారి**

**అన్నమయ్య జిల్లా**

**రాయచోటి.**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సహకార శాఖ

శ్రీ జి. వెంకటకృష్ణ
యమ్. ఏ. యమ్.ఫీల్,., హెచ్.డి.సి.యం.
జిల్లా సహకార అధికారి , కర్నూల్ నుండి

శ్రీయుత సహకార కమిషనర్ మరియు సహకార సంఘముల
రిజిస్ట్రార్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ వారికి

<u>దొంతి సంఖ్య: 1099/2023 - సి, తేది. 13 .06.2025</u>

ఆర్యా,

**విషయము:** సహకార శాఖ IYC_2025 ( అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025) జిల్లా సహకార సంఘముల అభివృద్ధి కమిటీ (DCDC) ద్వారా జిల్లా స్థాయిలో వేడుకలు నిర్వహించుట ఏడాది పొడవునా నెల వారీగా కార్యాచరణ ప్రణాళిక - మే నెల 2025 - కార్యక్రమ నివేదిక సమర్పించుట.

**సూచిక**: దొంతి సంఖ్య AGCO6 13034/5/2025 PAC SEC-సంఘముల రిజిస్ట్రార్ వారి కార్యాలయము, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, తేది 21.01.2025.

@@@

ఇందుమూలంగా సమర్పించునది ఏమనగా, సూచిక నందు శ్రీయుత సహకార కమీషనర్, మరియు సహకార సంఘాల రిజిస్ట్రార్, ఆంధ్ర ప్రదేశ్, గంటూరు వారు అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా, సంవత్సరము పొడవునా నిర్వహంచవలసిన కార్యాచరణ ప్రణాళిక IYC-2025 జిల్లా స్థాయి కమిటీ ద్వారా, జిల్లా కలెక్టర్ వారి ఆమోదము తీసుకోమని సూచనలు ఇచ్చినారు.

**అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 (IYC-2025) సందర్భంగా మే నెల 2025 నిర్వహించిన కార్యక్రమాలు**

అంతర్జాతీయ సహకార సంవత్సరం( IYC ) సందర్భంగా మే నెల 4వ తేదీన సిండికేట్ బ్యాంకు రిటైర్డ్ ఉద్యోగులు మరియు ఇతరుల మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో గాయత్రి ఎస్టేట్ నందుగల అర్క హాస్పిటల్ లో పేదలందరికీ ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఉచిత మెగా వైద్య శిబిరంలో అర్క హాస్పిటల్ వైద్యులు పాల్గొని వైద్యం అందించినారు.



**జిల్లా సహకార అధికారి, కర్నూలు జిల్లా ఆఫీస్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర (SASA) ది. 17.05.2025 న ఆఫీస్ స్టాఫ్ తో నిర్వహించిన దృశ్యములు**

స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర సందర్భంగా 3వ శనివారం జిల్లా సహకార అధికారితో పాటు సిబ్బంది పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేసినారు.







స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర (SASA) ది.17.05.2025 న పెద్దకడబూర్, ఆలూరు, అస్పరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం స్టాఫ్ తో నిర్వహించిన దృశ్యములు








**IYC 2025లో భాగంగా కర్నూలు మరియు నంద్యాల జిల్లాల మేనేజింగ్ కమిటీ ఆఫ్ ప్యాక్స్ మరియు ఇతర సహకార సంఘాల అధ్యక్షులకు "సామర్థ్య నిర్మాణం -నువరిపాలన" పైశిక్షణా కార్యక్రమము తేది:28.05.2025**

28.05.2025 తేదీన రాయలసీమసహకార శిక్షణా కేంద్రం అనంతపురము కర్నూలు మరియు నంద్యాల జిల్లాల మేనేజింగ్ కమిటీ ఆఫ్ ప్యాక్స్ మరియు ఇతర నహకార సంఘాల అధ్యక్షులకు IYC 2025 "సామర్థ్య నిర్మాణం - నువరిపాలన" పై కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి॥ కర్నూలు మీటింగ్ హాల్ నందు శిక్షణా కార్యక్రమము నిర్వహించబడినది. ఈ శిక్షణా కార్యక్రమానికి శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ బి. శ్రీనివాసులు గారు అధ్యక్షత వహించి ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ సహకార సంస్థల యొక్క భవిష్యత్తు కోసం సహకార సంఘాల అధ్యక్షుల పాత్ర మరియు ప్రాముఖ్యం ఎంతో ఉన్నదని వారు సహకార సంఘాల యొక్క భవిష్యత్తు కోసం సంఘ అధ్యక్షుడు ఒక బలమైన దృష్టిని వ్యక్తపరచాలని, సభ్యులు మరియు సిబ్బంది ఉమ్మడి లక్ష్యాల వైపు ప్రేరేపించాలన్నారు. అలాగే సహకార సంఘాలు బలోపేతం కోసం సంఘ అధ్యక్షుడు సహకార విలువలను సహకార సూత్రాలను పాటిస్తూ సభ్యులకు మరియు సంఘ సిబ్బందికి దార్శనిక మరియు స్ఫూర్తిదాయకంగా పనిచేయాలని తెలియజేస్తూ ఈ శిక్షణ సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవలసిన ఆవశ్యకత ఎంతో ఉన్నదని తెలియపరిచారు.

ఈ శిక్షణ కార్యక్రమానికి కర్నూలు జిల్లా సహకార అధికారి శ్రీ ఎస్. రామాంజినేయులు గారు ముఖ్య అతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ బహుళ రాష్ట్ర సహకార సంఘాల చట్టం 2002 లేదా సంబంధిత రాష్ట్ర సహకార సంఘాల చట్టాల గురించి లోతైన జ్ఞానం సంఘాల అధ్యక్షులకు ఎంతో అవసరమని అలాగే సహకార సంఘాల లక్ష్యాలను బలహీనపరిచే అనవసర రాజకీయ ప్రభావాన్ని మరియు అంతర్గత పోటీలను నివారించవలసిన అవసరం ఎంతో ఉన్నదన్నారు మరియు సంఘ అధ్యక్షులు సహకార సంఘాల సామర్థ్య నిర్మాణం కోసం వ్యూహాత్మక ప్రణాళికలను తయారుచేసుకొని సంఘాల బలోపేతంకోసం కృషిచేయాలిని ఇందుకు కావలసిన శిక్షణ ఎంతో అనుభవజ్ఞులైన అతిథి ఉపన్యాసకులు వారు చాలా క్లుప్తంగా మరియు వ్యూహాత్మకంగా శిక్షణ ఇస్తారని తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి విశిష్ఠ అతిథులుగా కర్నూలు జిల్లా సహకార ఆడిట్ అధికారి శ్రీమతి ఐ.డి.శిరీష గారు విచ్చేసి వారు మాట్లాడుతూ నాయకత్వం మరియు నిర్వహణ నైపుణ్యాలు పెంపొందించేందుకు దీర్ఘకాలిక వ్యూహాలను రూపొందించే సామార్థ్యాన్ని అభివృద్ధిచేయడానికి లక్ష్యాలను నిర్దేశించడానికి మరియు వాటి పురోగతి పర్యవేక్షించడానికి శిక్షణా కార్యక్రమాలు ఎంతో ప్రభావంతమైన సాధనాలుగా ఉంటాయని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అతిథి ఉపన్యాసకులుగా విశ్రాంత అసిస్టెంట్ రిజిష్టార్ శ్రీ కె. సుధీంద్ర రావు గారు విచ్చేసి ప్రాథమిక సహకార సంఘాలు అభివృద్ధి దశలో పయనించినప్పుడే సహకార సంఘాల అభివృద్ధి కొరకు తీసుకోవలసిన చర్యలు, ప్రణాళికలు, ఆర్థిక నివేదికలను అర్థంచేసుకోవడం, బడ్జెట్ వనరుల ఆప్టిమైజేషన్ మరియు ఉత్పాదక ఋణ వినియోగం మొదలగు అంశాల పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ/అనంతపురము జిల్లా సహకార విద్యాధికారి శ్రీ ఎం.బి.మురళీమోహన్ గారు శిక్షణార్థుల యొక్క సందేహాలను నివృత్తిచేశారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సి.ఇ.ఓ శ్రీ రామాంజినేయులు గారు పాల్గొని సహకార వ్యవస్థలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల యొక్క ప్రాముఖ్యతను గురించి మరియు బోర్డు, యాజమాన్యం మధ్య విధానాలు, రూపకల్పనలు గురించి వివరించారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో కర్నూలు మరియు నంద్యాల జిల్లాల మేనేజింగ్ కమిటీ ఆఫ్ ప్యాక్స్ మరియు ఇతర సహకార సంఘాల అధ్యక్షులు మరియు ఆడిటర్స్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ బి.శ్రీనివాసులు గారి వందన సమర్పణతో శిక్షణా కార్యక్రమము జయప్రదం గావించబడినది.





భవదీయులు,

సం/-జి. వెంకటకృష్ణ

జిల్లా సహకార అధికారి

కర్నూలు.

**ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం**

**సహకార శాఖ**

**నుండి,**
**శ్రీ యస్. రామాంజనేయులు,**
***యం.కాం., ఎల్.ఎల్.బి., హెచ్.డి.సి.యం.,***
**జిల్లా సహకార అధికారి,**
**నంద్యాల.**

**వరకు,**
**కమీషనరు మరియు సహకార సంఘముల రిజిస్ట్రారు**
**ఆంధ్ర ప్రదేశ్,**
**గుంటూరు.**

**ఆర్ . సి. నెం. 70 /2025-సి, తేది. 13-06-2025.**

అయ్యా,

**విషయం:** సహకార శాఖ – IYC_2025 (ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025) – DCDC ద్వారా జిల్లా స్థాయిలో వేడుకలు నిర్వహించడం – ఏడాది పొడవునా నెలవారీ కార్యాచరణ ప్రణాళిక – మే నెల నివేదిక - సమర్పించుట – గురించి.

*

**సూచిక:** సహకార కమిషనర్ మరియు సహకార సంఘాల రిజిస్ట్రార్, ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు యొక్క లేఖ నెం. AGC06-13034/5/2025-PAC SEC-CCRCS, తేదీ. 21-01-2025.

* * * * *

పై సూచికననుసరించి IYC 2025 లో భాగంగా, నంద్యాల జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములు మరియు ఇతర సహకార సంఘాల మేనేజింగ్ కమిటీ అధ్యక్షుల కోసం "సామర్థ్య నిర్మాణం-సుపరి పాలన" పై వర్క్ షాప్ 28.05. 2025 తేదీన నిర్వహించబడింది.

28.05.2025న రాయలసీమ సహకార శిక్షణా కేంద్రం, అనంతపురం వారి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములు మరియు ఇతర సహకార సంఘాల మేనేజింగ్ కమిటీ అధ్యక్షుల కోసం "సామర్థ్య నిర్మాణం-సుపరి పాలన" పై వర్క్ షాప్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, కర్నూలు మీటింగ్ హాల్‌లో నిర్వహించబడిన శిక్షణా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ బి. శ్రీనివాసులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, సొసైటీ అధ్యక్షుల పాత్ర మరియు ప్రాముఖ్యత సహకార సంఘాల భవిష్యత్తు కోసం బలమైన దృక్పథాన్ని వ్యక్తపరచాలని మరియు సభ్యులు మరియు సిబ్బందిని ఉమ్మడి లక్ష్యాల వైపు ప్రేరేపించాలని అన్నారు. అలాగే, సహకార సంఘాలను బలోపేతం

చేయడానికి, సొసైటీ అధ్యక్షుడు సహకార విలువలు మరియు సూత్రాలకు కట్టుబడి, సభ్యులు మరియు సొసైటీ సిబ్బందికి దార్శనిక మరియు స్ఫూర్తిదాయకమైన రీతిలో పని చేయాలి మరియు వారి నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉంది. దీనికోసం, వారు అపారమైన అనుభవం ఉన్న అతిథి అధ్యాపకులు, రిటైర్డ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీ కె. సుధీంద్రరావు గారు ఇచ్చిన సలహాలు, సూచనలను పాటించి, సంఘాల అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా సహకార అధికారి శ్రీ ఎస్. రామాంజినేయులు గారు హాజరై మాట్లాడుతూ, సహకార సంఘాల అధ్యక్షులు బహుళ రాష్ట్ర సహకార సంఘాల చట్టం 2002 లేదా సంబంధిత రాష్ట్ర సహకార సంఘాల చట్టాలపై లోతైన జ్ఞానం కలిగి ఉండటం చాలా ముఖ్యమని, సహకార సంఘాల లక్ష్యాలను బలహీనపరిచే అనవసరమైన రాజకీయ ప్రభావం మరియు అంతర్గత పోటీని నివారించాల్సిన అవసరం ఉందని అన్నారు. సహకార సంఘాల అధ్యక్షులు సహకార సంఘాల సామర్థ్య పెంపుదల కోసం వ్యూహాత్మక ప్రణాళికలను రూపొందించాలని మరియు సంఘాలను బలోపేతం చేయడానికి కృషి చేయాలని కూడా ఆయన అన్నారు. దీని కోసం, అవసరమైన శిక్షణను చాలా అనుభవజ్ఞులైన అతిథి లెక్చరర్లు అందిస్తారు, వారు చాలా సంక్షిప్త మరియు వ్యూహాత్మక శిక్షణను అందిస్తారని తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా కర్నూలు జిల్లా సహకార ఆడిట్ అధికారిణి శ్రీమతి శిరీష గారు హాజరై మాట్లాడుతూ, శిక్షణా కార్యక్రమాలు నాయకత్వం మరియు నిర్వహణ నైపుణ్యాలను పెంపొందించడానికి, దీర్ఘకాలిక వ్యూహాలను రూపొందించే సామర్థ్యాన్ని పెంపొందించడానికి, లక్ష్యాలను నిర్దేశించడానికి మరియు వాటి పురోగతిని పర్యవేక్షించడానికి చాలా ప్రభావవంతమైన సాధనాలుగా ఉంటాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో, రిటైర్డ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీ కె. సుధీంద్రరావు అతిథి అధ్యాపకుడిగా విచ్చేశారు మరియు ప్రాథమిక సహకార సంఘాలు అభివృద్ధి దశలో ఉన్నప్పుడు సహకార సంఘాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, ప్రణాళికలను అర్థం చేసుకోవడం, ఆర్థిక నివేదికలు, బడ్జెట్ వనరుల అంచనా మరియు ఉత్పాదక క్రెడిట్ వినియోగం మొదలైన వాటిగురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార విద్యా అధికారి శ్రీ ఎం.బి.మురళీమోహన్ ఎస్.ఐ/అనంతపురము శిక్షణార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు CEO శ్రీ రామాంజినేయులు గారు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొని, సహకార వ్యవస్థలో ప్రాథమిక సహకార సంఘాల ప్రాముఖ్యతను మరియు బోర్డు మరియు యాజమాన్యం మధ్య విధానాలు మరియు నిర్మాణాలను వివరించారు.

ఈ శిక్షణా కార్యక్రమానికి నంద్యాల జిల్లా చెందిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములు మరియు ఇతర సహకార సంఘాల మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు మొత్తం (53) మంది హాజరయ్యారు. అనంతపురంలోని రాయలసీమ సహకార శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ బి. శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలుపుతూ శిక్షణా కార్యక్రమం విజయవంతమైందని ప్రకటించారని తెలియజేయడమైనది.

ఇట్లు
తమ విధేయుడు
సం/-యన్. రామాంజనేయులు,
**జిల్లా సహకార అధికారి,**
**నంద్యాల.**


స్వాగతం
International Year of Cooperatives
సుస్వాగతం
ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘములు /
ఇతర సహకార సంఘముల కమిటీ సభ్యులకు సామర్థ్య నిర్మాణం (Capacity Building)
- సుపరిపాలన (Good Governance) పై శిక్షణా కార్యక్రమం
అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025




స్వాగతం
2025
International Year of Cooperatives
సుస్వాగతం
ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘములు /
ఇతర సహకార సంఘముల కమిటీ సభ్యులకు సామర్థ్య నిర్మాణం (Capacity Building)
- సుపరిపాలన (Good Governance) పై శిక్షణా కార్యక్రమం
అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025



**అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) అనంతపురము జిల్లాలో మే నెలలో జరిగిన కార్యక్రమములు**

అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) లో జిల్లా కలెక్టర్ వారు ఆమోదించిన క్యాలండర్ సంవత్సరంలో భాగంగా మే 7, 2025 వ తేదీన జిల్లాలోని రాయలసీమ కో- అపరేటివ్ శిక్షణ కేంద్రము నందు జిల్లా సహకార అధికారిని మరియు రాయలసీమ కో- అపరేటివ్ శిక్షణ కేంద్రము వారి అధ్వర్యంలో సామర్ధ్య నిర్మాణం అనే అంశం పై సహకార సంఘముల సిబ్బందికి మరియు సహకార శాఖ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించబడినది.






అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) మే 14, 2025 వ తేదీన అనంతపురము జిల్లా సహకార బ్యాంకు ముఖ్య కార్యనిర్వహనదికారిని వారి ఆధ్వరంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములను బ్యాంకుగా నిర్చితార్థం చేసి సహకార బ్యాంకులుగా నిర్వహించడమైనది.

స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమములు మే నెల మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమములో మే నెలలో 17 వ తేదీన బీట్ ద హీట్ థీమ్ కింద జిల్లాలోని వివిధ సహకార సంఘములలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది మరియు చెట్లు నాటే కార్యక్రమును చేపట్టాము. మరియు జిల్లాలోని అన్ని సహకార కార్యాలయాలలో పరిశుభ్రత కార్యక్రమమును కూడా నిర్వహించడము జరిగింది.






మరియు ఏప్రిల్ నేలతో పాటు మే నెలలో కూడా జిల్లా వ్యవసాయ అధికారిని వారి అద్వర్యంలో భుసార పరిక్షలు ఏప్రిల్ 24 నుండి మే 25 వ తేది వరకు గ్రామాలలో భుసార పరిక్షలు నిర్వహించే కార్యక్రమములో జిల్లాలోని వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల సభ్యుల భూముల భుసార పరీక్షా నిర్వహించుటకు వారికి శిక్షణ తరగతులు నిర్వహించి మరియు వారి భూ పరిక్షలు నిర్వహించాడమైనది.






మే నెల 19 వ తేది న అనంత గ్రామీణ రైతు మహిళా ఉత్పత్తి దారుల MACS Ltd., కమ్మవారి పల్లి, అనంతపురము మండలము & జిల్లా రైతులకు సంఘము నిర్వహించే కార్యక్రమముల గురించి అవగాహన సదస్సును అధ్యక్షుల వారి అధ్వర్యంలో నిర్వహించాడమైనది.

అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) లో భాగంగా అనంతపురము జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వారి అధ్వర్యంలో అనంతపురము జిల్లా మరియు శ్రీ సత్య సాయి జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల యుక్క ముఖ్య కార్య నిర్వహనదికరులకు, సిబ్బందికి మరియు సహకార శాఖ సిబ్బందికి "E PACS-ERP Training" అనంతపురము జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, అనంతపురములో 23.05.2025 తేదీన నిర్వహించడము జరిగింది.






ఇ.అరుణ కుమారి,

జిల్లా సహకార అధికారి,

అనంతపురము.

**File No.: DCOPTP-CR0GC/17/2023-SI-CACS-SSD-PTP, Dated: 11.06.2025.**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సహకార శాఖ

| నుండి | వరకు |
|---|---|
| శ్రీ ఆర్. కృష్ణా నాయక్, ఎం. ఏ., హెచ్. డి. సి. ఎం., | సహకార శాఖ కమిషనర్ మరియు, |
| డివిజినల్ సహకార అధికారి, | సహకార సంఘముల రిజిస్ట్రార్, |
| హిందూపురం, | ఆంధ్రప్రదేశ్, |
| శ్రీ సత్య సాయి జిల్లా. | గుంటూరు. |

అయ్యా,

విషయం: సహకార శాఖ –అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 (IYC-2025)- జిల్లాస్థాయిలో వేడుకలు నిర్వహించుట ఏడాది పొడవునా నెలవారీగా కార్యాచరణ ప్రణాళిక- మే నెలలో నిర్వహించిన కార్యక్రమముల యొక్క నివేదిక సమర్పించుట గురించి.

సూచిక: సహకార శాఖ కమిషనర్ మరియు సహకార సంఘముల రిజిస్ట్రార్, ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారి లేఖ, File No.: AGC06/13034/5/2025-PAC SEC-CCRCS, తేదీ: 20.01.2025.


&&&&&&

పై సూచికలో శ్రీయుత సహకార శాఖ కమిషనర్ మరియు సహకార సంఘముల రిజిస్ట్రార్, ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు వారు అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా నిర్వహించవలసిన కార్యక్రమ ప్రణాళికను డి సి డి సి కమిటీ ద్వారా జిల్లా కలెక్టర్ వారి ఆమోదము తీసుకొనమని సూచించి ఉన్నారు. దానికి అనుగుణంగా జిల్లా కలెక్టర్, శ్రీ సత్య సాయి వారు సంవత్సరం పొడవునా అంతర్జాతీయ సహకార సంవత్సరం యొక్క కార్యక్రమ ప్రణాళికను నిర్వహించవలనని డి సి డి సి కమిటీ ద్వారా ఆమోదించినారు.

**అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 మే నెలలో ఈ కింది కార్యక్రమములు జరిగినవి:**

మే 7, 2025వ తేదీన జిల్లా సహకార అధికారి, శ్రీ సత్య సాయి జిల్లా వారి ఆధ్వర్యంలో విభాగేయ సహకార కార్యాలయం, హిందూపురం నందు సహకార శాఖ ఆడిటర్లు అందరికీ ఈ-పాక్స్ ఆడిట్ గురించి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో జిల్లా సహకార అధికారి, శ్రీ సత్య సాయి జిల్లా, జిల్లా సహకార ఆడిట్ అధికారి, శ్రీ సత్య సాయి జిల్లా మరియు జిల్లాలోని ఆడిటర్లు అందరూ పాల్గొన్నారు.









స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమంలో మే నెలలో 7 వ తేదీన బీట్ ద హీట్ థీమ్ కింద డివిజనల్ సహకార కార్యాలయం హిందూపురం నందు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగినది. జిల్లా  సహకార కార్యాలయం మరియు జిల్లా  సహకార ఆడిట్ కార్యాలయం లో చలివేంద్రమును మరియు చెట్లు నాటే కార్యక్రమములను చేపట్టారు. అంతేకాకుండా జిల్లాలోని అన్నీ సహకార కార్యాలయాల్లో పరిసరాల పరిశుభ్రతను కార్యక్రమమును కూడా నిర్వహించడం జరిగినది.









అనంతపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వారి ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘముల యొక్క ముఖ్య కార్యనిర్వహణ అధికారులకు, సిబ్బందికి మరియు సహకార శాఖ సిబ్బందికి "E-PACS- ERP Training" అనంతపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్, అనంతపురంలో 23.05 2025న నిర్వహించడం జరిగినది. ఇందులో కేంద్ర బ్యాంకు యొక్క ముఖ్య కార్యనిర్వహణ అధికారి మరియు పర్సన్ ఇన్చార్జ్ అయిన జాయింట్ కలెక్టర్, అనంతపురం వారు, శ్రీ సత్యసాయి జిల్లా సహకార ఆడిట్ అధికారి వారు పాల్గొనడం జరిగినది.







అంతేకాకుండా 30.05. 2025 వ తారీఖున అనంతపురంలోని రాయలసీమ సహకార శిక్షణా కేంద్రం లో " ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘముల సామర్ధ్య నిర్మాణం అనే అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించబడినది అందులో శ్రీ సత్య సాయి జిల్లా యొక్క సహకార శాఖ సిబ్బంది మరియు సహకార సంఘముల సిబ్బంది పాల్గొనడం జరిగినది.





ఇట్లు

తమ విశ్వసనీయులు,

11/06/25

జిల్లా సహకార అధికారి,

శ్రీ సత్య సాయి జిల్లా.